


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 13 జూలై 2025

పేజీలు 12


## అబద్ధాలు చెప్పడంలో
# జగన్‌కు డాక్టరేట్ ఇవ్వొచ్చు



అబద్ధాలను చెప్పి ప్రజలను మభ్య పెట్టడంలో జగన్మోహన్‌రెడ్డికి డాక్టరేట్ ఇవ్వొచ్చని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎద్దేవా చేశారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ అధికారం పోయాక వైసీపీ నాయకులకు ఫ్రస్టేషన్ పరాకాష్టకు చేరిందని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ఎవరిపైనా కేసులు పెట్టాలనే ఆలోచన లేదని తప్పులు చేసిన వారిని, తప్పుడు వ్యక్తులను వారిని శిక్షించే కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.

కదిరి, మేజర్ న్యూస్

- వైసీపీ నాయకులకు ఫ్రస్టేషన్ పరాకాష్టకు చేరింది
- తప్పులు చేసిన వారికి శిక్షిస్తాం
- రానున్న రోజులలో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ది చేయాలన్న ఆలోచనలో సీఎం
- కేసులు పెట్టి భయపెట్టాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

03



## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు అర్చకులు శనివారం వేకువ జామునే లక్ష్మీ నరసింహ స్వామి మూల మూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, పట్టు వస్త్రాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి, భాజా భజంత్రీల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారిని ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. తదనంతరం నరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవ మూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం

మిగతా 02




## అనంతపురం వన్ టౌన్
# సిఐగా వెంకటేశ్వర్లు?

- గత కొన్ని రోజులుగా ఇన్చార్జిలు
- వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో గత నెల రోజులుగా 1టౌన్‌లో సిఐ లేక ఫిర్యాదుదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి,వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పడింది. నగరంలో సుమారు 50 వార్డులు ఉండగా 19 వార్డులు వన్ టౌన్ పరిధిలోనే ఉన్నాయి. ప్రతిరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు జరుగుతూ ఉంటాయి. వినాయక నగర్ , రాణి నగర్ బిందెల కాలనీ ,బుడ్డప్ప నగర్ టీవీ టవర్ ప్రాంతాల నుంచి ప్రజలు ఫిర్యాదులను తీసుకొని వస్తూ ఉంటారు. మరోవైపు గత కొన్ని రోజులుగా వడ్డీ వ్యాపారుల ఆగడాలు ఎక్కువవుతూ ఉన్నాయి. నిత్యం ఏదో ఒక వడ్డీ వ్యాపారి వన్ టౌన్ పరిధిలో బాధితులను ఇబ్బందులు పెడుతూ ఉన్న పరిస్థితి. నెల రోజులు గడుస్తున్నా సిఐ రాకపోవడం, సుబ్రహ్మణ్యం, గురుమూర్తి, వీరి పేర్లు వినబడినప్పటికీ ఎవరుకి, పోస్టింగ్ ఇవ్వలేదు, విధులుకు హాజరు కాలేదు. పూర్తిస్థాయిలో సీఐగా ఇంకా ఎవరిని నియమించకపోవడం వల్ల ఫిర్యాదుదారుల పిటిషన్లు

మిగతా 2లో


సూర్య
10 Jul 2025 - Page 14
పరిగి రోడ్ల మీద ప్రవహిస్తున్న మురుగు నీరు

### పంచాయతీ కార్యదర్శి సంజప్ప అంటే
# ఉన్నత అధికారులకు భయమా?

08

# లేపాక్షి శిల్పకళ మహాద్భుతం..

- వీరభద్ర ఆలయాన్ని సందర్శించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమార్తె సురభి వాణి దేవి
- ఘన స్వాగతం పలికి.. సత్కరించిన ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్

08



## అంగన్వాడి సెంటర్లకు
# తాళాలు

### పట్టించుకోని సూపర్వైజర్స్
### పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం నిజమెంత?

కనేకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి సెంట్రల్ ధార చిన్న పిల్లలకు చదువులు చెబుతూ పౌష్టికా ఆహారాన్ని అందించి ఉన్నత స్థాయికి తేవాలని ఉద్దేశంతో అంగన్వాడి పాఠశాలను నడిపిస్తుంది. కానీ కొందరు అంగన్వాడి కార్యకర్తల నిర్లక్ష్యం కారణంగా అంగనవాడి సెంటర్లను సూపర్వైజర్ చేసే అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాఠశాలలకు తాళాలు వేసి ఇష్టానుసారంగా చేస్తున్నారని పలువురు ఆరోపించారు. శనివారం స్థానిక సెంటర్లను వెళ్లి చూడగా 5 సెంటర్ మరియు 10.3సెంటర్లు తలుపులు వేసి తాళాలు వేశారు. ఆరో సెంటర్లో ఒక పిల్లవాడు కూడా లేరు 12 ఆరు సెంటర్ల వాళ్ళు బాతాకాయ్ కొడుతూ కాలక్షేపాలు చేస్తున్నారు. కానీ వీటికి ప్రభుత్వం నుండి వస్తున్న పౌష్టికాహారం గాని వివిధ ఆహారం సామగ్రి గాని ఏమైనట్లు పలువురు

మిగతా 3లో

### అనంతపురం వన్ టౌన్

# సిఐగా వెంకటేశ్వర్లు?

▸▸ మొదటి పేజీ తరువాయి

మరుగున పడుతున్నాయి. వన్‌టౌన్ పరిధిలో నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతం మరియు బంగారం వ్యాపారాలు జరుగుతూ ఉంటాయి. ఖాళీగా ఉన్న ఒకటౌన్ పోలీస్ స్టేషన్లో సిఐగా రావడానికి చాలా మంది ప్రయత్నాలు చేశారు అందులో వెంకటేశ్వర్లు, సిఐ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, రాఘవేంద్ర, ప్రకాష్, నరసింహులు పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

## బీమా గడువు 30వరకు పొడిగించాలి

### ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రకటించిన ప్రధాన మంత్రి ఫసల్ భీమా వాతావరణ ఆధారిత పంటల బీమా ప్రీమియం గడువును జులై 30వ తేదీ వరకు పొడగించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటల బీమా నమోదు చేసుకోమని అధికారులు చెబుతున్నా రైతులు ఎక్కడ చెల్లించాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి ప్రీమియం చెల్లింపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బీమా ప్రీమియం వేరుశనగ ఎకరాకు రూ.640లు పత్తి ఎకరాకు రూ.1900లు, చీనీకు రూ.2750లు, టమోటాకు రూ.1600లు చెల్లించాల్సి ఉందన్నారు. ఇంత మొత్తం ప్రీమియం చెల్లించలేక రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రీమియం రద్దు చేసి, ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించి రైతులను ఆదుకోవాలని తెలిపారు.

## ఉత్తమ ఏఎన్ఎం గా వనజ్యోతికి అరుదైన గౌరవం

### డిఎంహెచ్ఓ డా ఈబి దేవి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఏఎన్ఎం వనజ్యోతి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటాం పల్లి గ్రామంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, మారుమూల ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించినందుకు ఉత్తమ ఏఎన్ఎం గా వనజ్యోతి ఎంపికయ్యారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో శనివారం జరిగిన ఉత్తమ అధికారుల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఈబి దేవి ఉత్తమ ఏఎన్ఎం గా ఎంపికైన వనజ్యోతిని ప్రశంసా పత్రం, నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు. స్టాటికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, డెమో అధికారులు త్యాగరాజు, గంగాధర్ ఉత్తమ ఏఎన్ ఎం వనజ్యోతి సేవలను ప్రశంసిస్తూ, ఆమెను అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగే విధంగా గ్రామీణ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారని, అదేవిధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడంలో ఏఎన్ఎం వనజ్యోతి కృషిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఉత్తమ ఏఎన్ఎం వనజ్యోతి మాట్లాడుతూ వజ్రకరూర్ మండల వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి, వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రోత్సాహంతోనే ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. ఉత్తమ అవార్డులు, సత్కారాలు తన బాధ్యతను మరింత పెంచుతాయని ఏఎన్ఎం వనజ్యోతి తెలిపారు. వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి, సి హెచ్ ఓ లక్ష్మీదేవి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్ పలువురు ఏఎన్ఎం లు ఉత్తమ ఏఎన్ఎం అవార్డుకు ఎంపికైన వనజ్యోతికి అభినందనలు తెలిపారు.

## యువత ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి...

- ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి...
- అంబికా ఫౌండేషన్ సేవలు అభినందనీయం...
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- ఉపాధి కల్పనే లక్ష్యం..
- ఎంపి అంబికా లక్ష్మీనారాయణ
- మెగా జాబ్ మేళాకు భారీ స్పందన...




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :చదువుకున్న నిరుద్యోగ యువకులు ఆత్మవిశ్వాసంతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం పార్లమెంట్ సభ్యులు, ఓబీసీ, కేంద్ర సిల్క్ బోర్డ్, లేబర్, టెక్స్టైల్స్ మరియు నైపుణ్యాభివృద్ధి కమిటీ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్. కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు పొంది ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అలాగే మంచి లక్ష్యాలతో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ఎదిగి ఆర్థికప్రగతిసాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ యువతకు ఎంతో మార్గదర్శ కంగా నిలిచారని అంబికా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు మెగా జాబ్ మేళా జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ప్రాంతం అనంతపురం జిల్లా మూడవ స్థానంలో ఉందన్నారు. జిల్లాలోని ఎంతో మంది నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రయత్నం చేసుకుంటారని అలాంటి వారికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. దాదాపు 25 పైగా వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధుల సహకారంతో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. యువతకు తమ వంతుగా ప్రోత్సహిస్తున్న అంబికా ఫౌండేషన్ నిర్వాహకులను కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా తపన పడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయ కమని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. యువతకు ఉపాధి కల్పనే ముఖ్య లక్ష్యమని తెలిపారు..అంబికా ఫౌండేషన్ అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోతూనే యువతకు ఉపాధి కల్పించాలని ధ్యేయంతో వివిధ కంపెనీల సహకారంతో నేటి మెగా జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ జాబ్ మేళా కు సంబంధించి ఆన్లైన్ ద్వారా సుమారు 1600 మంది దరఖాస్తు చేసుకున్నారని, ప్రస్తుతం 2000 దాకా వచ్చిన అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. తొలిసారి నిర్వహించిన జాబ్ మేళాలో 200 మంది దాకా నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు అంబికా ఫౌండేషన్ ద్వారా కల్పించామని ఈరోజు రెండవ దశలో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం తనకెంతో ఆనందంగా ఉందని ఇంత పెద్ద ఎత్తున స్పందన లభించడం గొప్ప విషయం అన్నారు. గత ఎన్నికల సమయంలో తాను యువతను ప్రోత్సహిస్తానని మాట ఇచ్చానని దానికి అనుగుణంగానే ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అంబికా ఫౌండేషన్ దినదినాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న వారందరికీ ఎంపి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మెగా జాబ్ మేళాలో వందలాదిమంది నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీ తనయుడు డా.జి.వి.వీక్షిత్ మాజీ నగర మేయర్ స్వరూప, ప్రముఖ న్యాయవాది పరిటాల శైలజ వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు నిరుద్యోగ యువతీ యువకులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం నివారణ, వైద్య పునరావాస శిబిరం..



కూడేరు మేజర్ న్యూస్: స్థానిక కూడేరు మండల పరిధిలోని లేప్రోసి కాలనీ యందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు వైద్యధికారిణి పి.ఉషారాణి ఆదేశాలు మేరకు మెడికల్,క్యాంపునిర్వహించడం జరిగినది.ఈకార్యక్రమానికి అదనపు డి యం హెచ్ ఓ శ్రీమతి అనుపమ జేమ్స్,యం నాగన్న పి యం ఓ,ఎం పి మరియదాస్ డి పి యం ఓ, లేప్రోసి కాలనీ కీ విచ్చేయడం జరిగినది.పేషెంట్స్ కు ఉచితంగా మందులు, బ్యాండెజ్ క్లాత్ అందజేయడం జరిగింది. అదేవిదంగా టెంకాయ మొక్కలు పెంపకం నీటి సదుపాయం గురించి అక్కడ నివాసం ఉన్న వారిని అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమునకు హెల్త్ సూపర్వైజర్, రవీంద్ర, హెల్త్ అసిస్టెంట్ శివప్రసాద్, యస్ భాను ఏయన్‌యం, ఆశాలు పాల్గొన్నారు.

## వైకుంఠ సమారాధనలో పాల్గొన్న వైసీపీ సమన్వయకర్త మెట్టు



కనేకల్లు, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి సతీమణి మాజీ సర్పంచ్ విజయలక్ష్మి వైకుంఠ సమారాధన కార్యక్రమంలో శనివారం రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కనేకల్ మండలం పరిధిలోని గరుడచేడు గ్రామంలోని వైయస్ పార్టీ సీనియర్ నాయకులైన ఆలేరు గోపాలరెడ్డి ఆలేరు విజయలక్ష్మి వైకుంఠ సమారాధన కార్యక్రమాలో భాగంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, మరియు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, అనంత వెంకట్రామిరెడ్డి నాయకులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండలం పార్టీ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, మారంపల్లి మారన్న, రచ్చు మర్రి హళ్లి నాగరాజు, ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చినవారికి రామాయణ కావ్యాన్ని అందించారు.

## శ్రీ ఆంజనేయస్వామి, దుగ్గెమ్మ దేవాలయాల్లో జలధి పూజ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దకుంట గ్రామంలో ఘనంగా జలది పూజ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాస శనివారం శ్రీ ఆంజనేయ స్వామి, దుగ్గెమ్మ దేవాలయంలో జలధి పూజ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ అని పూజా కార్యక్రమాలలో భాగంగా పెన్నా నది పరివాహక వద్ద గంగపూజ నిర్వహించి కళశాల తో నీటిని తీసుకువచ్చి గ్రామంలోని దేవాలయాల్లో మూల విరాట్‌కు పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులకు పూనకంపుని రైతులకు పంటల దిగబడుల గురించి తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయని, పంటలు దిగబడికి అనుకూలమైన ఖరీఫ్, రభీ రెండు పంటలు అనుకూలమని, ఈ సంవత్సరం రైతులకు పంటలు శేనుగులు నాలుగు భాగాలు, కందులు మూడు భాగాలు, మిరుప మూడు భాగాలు పండుతాయని పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కామ్రేడ్ వెంగమనాయుడు వర్ధంతి.. సిపిఐ నాయకుల ఘన నివాళులు




యాడికి, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో కామ్రేడ్ వెంగమ నాయుడు 28వ వర్ధంతిని సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళు లర్పించారు. వర్ధంతి సందర్భంగా యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ సిపిఐ నాయకులతో కలిసి కామ్రేడ్ వెంగమ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, జూటూరు బషీర్, గరిడి శివన్న, రామయ్య, వెంకటయ్య, చౌడప్ప, బాల చౌడయ్య, పల్లా కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, స్టాంప్ రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, సిపిఐ నాయకులు వెంకటస్వామి, మాబు సిపిఐ నాయకులు వెంగమ నాయుడు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సారూ అన్యాయం!

## సంబంధంలేని వారిని కేసులో ఇరికించే ప్రయత్నం

### బి.కే.ఎస్.సిఐ కి చెన్నంపల్లి వైసీపీ నాయకుల విన్నపం



శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ : గొడవ జరిగిన సమయంలో ఊరిలో లేని వారిని గొడవకు సంబంధమే లేని వారిని అనోవసరంగా కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని బుక్కరాయసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ కు చెన్నంపల్లి వైసీపీ నాయకులు వినతితో విన్నవించారు. శనివారం ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరుకొని సీఐతో వారు మాట్లాడుతూ.. చెన్నంపల్లి గ్రామంలో జరిగిన సంఘటనకు సంబంధించి టిడిపి వారి చేతిలో దాడికి గురైన వైసీపీ నాయకులు అంతా ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, అయితే గొడవ జరిగిన సమయంలో అక్కడ లేని వారిపై సైతం కేసు నమోదు చేశారని తెలిసిందన్నారు. తగు విచారణ జరిపి గొడవలకు సంబంధంలేని వారిని ఈ అక్రమ కేసులు నుండి తప్పించాలని వారు కోరారు. సిఐ ని కలిసిన వారిలో శ్రీకాంత్ రెడ్డి, జడ్పిటిసి నీలం భాస్కర్, చెదుల్లా సర్పంచ్ శ్రీనివాసరెడ్డి , భయపరెడ్డి, కాటమయ్య,రాజు, కాలవ నారాయణస్వామి, రాజారెడ్డి, చిన్నపరెడ్డి,బండి పుల్లయ్య, శేషానంద రెడ్డి, వడ్డే లక్ష్మీనారాయణ, పటాన్ భాషా, సాకే అంజి అనిల్ కుమార్ రెడ్డి, టిప్పు సుల్తాన్ సంఘం భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాలు చెప్పడంలో జగన్‌కు డాక్టరేట్ ఇవ్వొచ్చు

▸ మొదటి పేజీ తరువాయి

కేసులు పెడితే ఏమవుతాయని, ఎన్నికేసులు పెడతారు, ఎవరు భయపడతారు అన్న ఆలోచనలో వారున్నారని, మిమ్మల్ని భయపట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. వ్యవస్థలను విచ్చిన్నం చేసి, కోర్టులను నుంచి తప్పించుకోవచ్చని ఆలోచన మీకుందని, కానీ మిమ్మల్ని చేసిన తప్పులను వెంటాడుతాయని హెచ్చరించారు. మాట తప్పను, మడమ తిప్పను, వారంలో సీపీఎస్ ను రద్దు చేస్తా అని ప్రగల్భాలు పలికారని, అధికారంలోకి వచ్చాక అక్రమమైనింగ్, బాక్సైట్ తవ్వకం, ఇసుక మాఫియా,మద్యం మాఫియా ఇలా చేశారని, మద్యపాన నిషేదం అమలు చేస్తాను.. అని చెప్పి 15ఏళ్ల మద్యం వ్యాపారాన్ని చేపట్టి దోచుకొన్నారని విమర్శించారు. 1000 ఫించన్ పెంచడానికి ఐదేళ్లు పట్టిందని విమర్శించారు. రప్పా..రప్పా నరుకుతాం..చీకట్లో కనుసైగ చేస్తే జరిగిపోవాలి అని పేర్నినాని, అంబటి రాంబాబు లాంటి మాట్లాడటం సిగ్గు చేటని, మిమ్మల్ని ప్రజలకు ఛీకొట్టి ఏడాది అయినా బుద్దిరాలేదంటూ విమర్శించారు. మీ పతనం ప్రజావేదిక కూల్చివేతతోనే మీ పతనం ప్రారంభమైందని విమర్శించారు. రోడ్ల వెంబడి తిరుగుతూ ఒకసారి తలకాయలు తొక్కుతావు..మరోసారిమామిడి కాయలు తొక్కుతావు అంటూ విమర్శించారు. తాము ప్రజలు, ప్రజాస్వామ్యంలో ఉన్నామని, ప్రభుత్వం నిర్మాణాత్మకంగా, బాధ్యతగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. తాము ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడానికి ప్రజల వద్దకు వెళు తున్నామని తెలిపారు. ఈ ఏడాది కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల్లో అమలు చేయడం జరుగుతోందని, రానున్న రోజుల్లో మరింతగా సంక్షేమాన్ని, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి నెలలో రూ. 4వేలు ఫించన్‌తో పాటు అదనంగా మరో మూడువేలు కలిపి రూ. 7వేలు ఫించన్ అందించడం జరిగిందన్నారు. తాము ఇచ్చినహామీలైన ఫించన్లు, ఎన్టీఆర్ పక్కా గృహాలు, గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు, ఉచిత సిలెండర్లు, అమ్మకు వందనం, అమరావతి నిర్మాణం, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయిల ఏర్పాటు, జాతీయ రహదారులు మంజూరు, రైతులకు సంబందించిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరణ కాకుండా చూశామని, ఇలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రజలకు ఇంకా మంచి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తపన పడుతున్నారని తెలిపారు. వైసీపీ నాయకులకు తాము చేస్తున్న మంచిని చూడలేక, తమకు భవిష్యత్తు ఉండదని ఆలోచనలో ఉన్నారని, అందుకే మత విద్వేషాలు రెచ్చగొడుగుతున్నారని, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికూడా వైసీపీ నాయకులకు బుద్ది రాలేదని, ఇకనైనా ప్రజలను మభ్య పెట్టే ఆలోచనలు మానుకోవాలని సూచించారు.

## కొండ కింద వీధి కాలనీలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి పట్టణంలో శనివారం సుపరిపాలన లో తొలి అడుగులో భాగంగా ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు 68వ బూతు నందు బూత్ కన్వీనర్ బొట్టు శేఖర్, బూతు ఇంచార్జ్ పామి శెట్టి గోపి, ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలన గురించి, అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి మరియు ఎమ్మెల్యే జె.సి అస్మిత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి గురించి ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగినది. గత ప్రభుత్వంలో తాగునీరుకి యాడికి పట్టణ ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు కానీ అస్మిత్ రెడ్డి శాసనసభ్యులుగా గెలిచి నప్పటినుండి యాడికి ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చేసినందుకు ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురాజ్, సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, వెంకటేష్, కేశవ, నంద్యాల రంగస్వామి, యాడికి పొట్టి రవి, కోటపెళ్ల తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లకు తాళాలు

▸ మొదటి పేజీ తరువాయి

ఆరోపిస్తున్నారు. ఈ సెంటర్ లపై ప్రతిరోజు సూపర్వైజింగ్ చేసే అధికారులు వెళ్లకపోవడం వల్లనే ఇలా ఇష్టానుసారంగా అంగనవాడి సెంటర్ నడుస్తున్నాయని తెలుస్తుంది. పిల్లలకి ఇచ్చే పౌష్టికాహారం కూడా సరిగ్గా లేదని పలువురు ఆరోపించారు. ఆరో సెంటర్లో గత డిసెంబర్ నుండి ఆయా లేరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంగనవాడి సెంటర్లను పర్యవేక్షణ జరిపి నాణ్యమైన చదువు ఆహారం అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఇదే విషయాన్ని సిడిపిఓ నాగమణి ని వివరణ కోరగా మాధ్యమాల ద్వారా పాఠశాలలకు తాళాలు వేసిన ఫోటోలు వచ్చాయని వీటి పైన జూమ్ మీటింగ్లో మాట్లాడానని అంగన్వాడీ సెంటర్లకు సరిగా రాకపోయినా ఆహారం సరిగా అందించకపోయినా వీరికి మెమోలు అందిస్తామని ఆమె తెలిపారు.

## 27వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు



తాడిపత్రి, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకుపట్టణంలోని 27 వ వార్డులో టిడిపి కౌన్సిలర్ రేష్మ పర్వీన్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ,తల్లికి వందనం వంటి పథకాల అమలు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.అలాగే హాస్పిటల్ పాలెం లోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు పాలు, గుడ్లు పంపిణీ చేశారు.

## 31న సిపిఐ జిల్లా బహిరంగ సభ

### సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ పిలుపు



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని సిపిఐ కాలని నందు సిపిఐ పట్టణ 3 శాఖల మహాసభలు సమీవుల్లా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ హాజరై మహాసభ ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా సిపిఐ నూతన కమిటీ సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. సిపిఐ1వ శాఖ కార్యదర్శి గా సమీవుల్లా 2 వ శాఖ కార్యదర్శి గా కమల్ భాష, 3వ శాఖ కార్యదర్శి గా ఇమ్రాన్, సహాయ కార్యదర్శులు గా సబీరా, అనూష,ఆసియా భాను, కార్యవర్గ సభ్యులుగా జిలాన్, దస్తగిరి,ఫైరోజ్, శివ, చంద్రకళ, యూనుస్, సిద్దిక్, తదితరు లను శాఖ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, కార్యవర్గ సభ్యులు మారుతీ రెడ్డి, చలపతి, జబివుల్లా, సమితి సభ్యులు నౌషాద్, సురేష్, జియా, ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో ఆగని రైళ్లను ఆపాలి, రద్దు అయిన రైళ్లను పునరుద్ధరించాలి..

### కేంద్ర సహాయ మంత్రి కి విన్నవించిన బిజెపి నాయకులు



తాడిపత్రి,మేజర్ న్యూస్: అనంత పురం జిల్లా పర్యటనలో భాగంగా గుంతకల్లు పట్టణంలో రోజ్ గార్ మేళాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన, కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ని తాడిపత్రి పట్టణ బిజెపి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడిపత్రి రైల్వే స్టేషన్లో ఆగని మరియు కుంభమేళా సమయంలో నిలిపివేసిన రైళ్లను పునరుద్ధరించాలని బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడిపత్రి ప్రాంతంలో అనేక పరిశ్రమలు, పర్యాటక ప్రాంతాలు, అనేక పంటల ఎగుమతిలో తాడిపత్రి రైల్వే స్టేషన్ ముందంజలో ఉందని, తాడిపత్రి ప్రాంతం నుంచి అనేక ప్రాంతాలకు ఎగుమతులు జరుగుతుంటాయని తెలిపారు. నిత్యం వేలాదిమంది రైల్వే ద్వారా ప్రయాణం చేస్తుంటారని ఆయనకు తెలియజేశారు. తాడిపత్రి రైల్వే స్టేషన్లో కొన్ని రైళ్లను ఆపడం లేదు అని వాటిని వాటిని రైల్వే స్టేషన్లో ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కుంభమేళా సమయంలో నిలిపివేసిన కొన్ని రైలు సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని విన్నవించారు. అనంతరం కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది అని వారు తెలియజేశారు.

## ఆగష్టు 3న బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం

### మద్దతు ప్రకటించిన ప్రజా, కుల సంఘాల నాయకులు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రిజర్వేషన్ల పరిరక్షణ సమితి రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టే బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా లోని కుల సంఘాల, ప్రజా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించి పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్పీఎస్ వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. దేశంలో జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాలలో వాటా కావాలని, చట్ట సభ లలో బీసీలకు 44శాతం రిజర్వేషన్ల ను అమలు చేయాలని, విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థ లలో, ప్రయివేట్, కార్పొరేట్ సంస్థ లలో 44శాతం బీసీలకు రిజర్వేషన్ కోసం అన్ని పార్టీ లు, ప్రజా సంఘాలు, దళిత, గిరిజన సంఘాలు మద్దతుగా నిలవాలని, బహుజన ప్రతినిధులు ఈ డిమాండ్ కోసం తమ వేదికలలో గళం విప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లో కులాల వారీగా జనాభా ను లెక్కించాలని తీసుకొన్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. ఈ డిమాండ్ కోసం సహాయం చేసిన వారికి అభినందనలు తెలియ చేసే కార్యక్రమాన్ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి చేపట్టడం జరిగింది.

ఈ బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఆగష్టు 3న అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ లో జరుగుతుంది. కావున బహుజన విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, కళాకారులు, రాజకీయ నాయకులు కార్యకర్త లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో బహుజన ప్రజా సంఘాల నాయకులు సాకే శ్రీహరి, చిరుతల విఠల్ గౌడ్, కమ్మన్న, డాక్టర్ ఆర్ నారాయణ నాయక్, ఎస్ సురేష్ బాబు, బాలరాజు,బాషా, మావిటి శ్రీరాములు, పామన్న యాదవ్, టి.ఆదినారాయణ, పి.జయరాములు, ఎస్ శ్రీనివాసు లు, ఆర్ మహేష్ నాయక్, ఉమా శంకర్,హరి గౌడ్, ఎల్లప్ప,దివిటి సోమశేఖర్ తూముచెర్ల కురుబ హరి, గిరికా మురళి, కప్పల జమదగ్ని, సాయి నాథ్ యాదవ్, మనోజ్ మౌర్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### సత్య నారాయణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్, అనంతపురం శ్రీ నాగ మద్దయ్య అనంతపు రము ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రాయల్ నగర్ లో ఉన్న కల్లు డిపోను ఆకస్మిక తనిఖీ చేశారు. డిపో లో ఉన్న కల్లును స్పాట్ టెస్ట్ నిర్వహించగా క్లోరల్ హైడ్రేట్ లేదని నిర్ధారణ అయినది, డైజోఫాం, అల్ప్రోజాలం లాంటి రసాయన పదార్థాలు ఉన్నాయన్న అనుమానంతో చిత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ లాబొరేటరీ పంపుటకు నిమిత్తం శ్యాంపుల్ తీయడమైనది. ఈ సందర్భంగా అనంతపురము శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా కల్తీ కల్లును నిరోధించు టకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కల్తీ కల్లును అమ్మితే కల్లు షాపు నిర్వాహకుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే బాధ్యులైన అధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐ. జయ నరసింహ సిబ్బంది పాల్గొన్నారు.

# రైళ్లలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై సుడిగాలి తనిఖీలు



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని రైల్వే స్టేషన్లో రాష్ట్ర డిజిపి ఈగల్ విభాగం ఐజి ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు, ఈగల్ సెల్ అనంతపురం జిల్లా, లోకల్ పోలీస్, జిఆర్పి, ఆర్పిఎఫ్ సిబ్బంది సమన్వయంతో మహారాష్ట్రలోని లోక్ మాన్య తిలక్ టెర్మినస్ నుంచి కోయంబత్తూర్ వరకు నడిచే ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నం. 11014) లో నిన్న అర్ధరాత్రి అనంతపురం నుంచి గుంటకల్ వరకు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రైళ్లలో మత్తుపదార్థాల అక్రమ రవాణా, గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఇతర నిషేధిత పదార్థాల రవాణాను అడ్డుకోవడం, ప్యాసింజర్లలో భద్రతాపై అవగాహన కల్పించడం. తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన ప్రయాణికుల బ్యాగులు, సామాన్లు తనిఖీ చేయడం, సరైన పత్రాలు లేని సరుకు తగిన ప్రక్రియ ద్వారా సీజ్ చేయడం జరిగింది. ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని, రైళ్ల ద్వారా డ్రగ్స్, గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈగిల్ విభాగం హెచ్చరిస్తుంది. ప్రజలు లేదా ప్రయాణికులు రైల్వేలో డ్రగ్స్ లేదా గంజాయి రవాణా చేస్తున్నట్లు అనుమానం వచ్చినప్పుడు వెంటనే ఈగల్ విభాగం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం ఇవ్వలన్నారు.

# కేంద్రమంత్రి భూపతి శ్రీనివాస వర్మను కలిసిన దగ్గుపాటి సౌభాగ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి శ్రీనివాస వర్మను బిజెపి మహిళా మోర్చా నాయకురాలు దగ్గుపాటి సౌభాగ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు . గుంతకల్ పట్టణంలోని నామాల సేటు కళ్యాణ మండపం వేదికగా జరిగిన రోజ్గార్ జాబ్ మేళా కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి భూపతి శ్రీనివాస్ వర్మను కలిసిన దగ్గుపాటి సౌభాగ్య ఆయనకు పార్టీ తరఫున పూల బొకే ఇచ్చి అభివాదం తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లో విస్తృతం చేయాలని కేంద్రమంత్రి తెలిపినట్లు సౌభాగ్య తెలిపారు. భాజపా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, ఐక్యతతో రాష్ట్రంలో భాజాపా బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కేంద్రమంత్రి భూపతి శ్రీనివాస్ వర్మ ఆదేశించినట్లు భాజపా జిల్లా మహిళా మోర్చా నాయకురాలు దగ్గుపాటి సౌభాగ్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సంధి రెడ్డి శ్రీనివాసులు, దగ్గుపాటి శ్రీరామ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# దేశంలోనే ప్రతిష్టాత్మకంగా జిల్లాల్లో వైద్యుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ

## ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ దగ్గుమాటి శ్రీహరిరావు

### ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్యుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ

### వైద్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

### ఇతర దేశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న వారి సమస్యలను పరిష్కరిస్తాం

### రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది

**అనంతపురం, మేజర్ న్యూస్ :** దేశంలోనే ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఆయా జిల్లాలలో వైద్యుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రత్యేకంగా ప్రారంభించామని ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ దగ్గు మాటి శ్రీహరి రావు తెలిపారు. నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్యుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని ఆయన నిశితంగా పరిశీలించారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న వైద్యులకు తన చేతుల మీదుగా ఆయన వైద్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం, ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ షారోన్ సోనియా తో పాటు ఆయా వైద్య విభాగాలకు సంబంధించిన వైద్యులతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను గతంలో ఎప్పుడూ లేని విధంగా వైద్యులకు ఆయా జిల్లాలలో ఏర్పాటుచేసి ఎంతో తోడ్పాటును అందించామని తెలిపారు. ఈ ప్రక్రియను దేశంలోనే ప్రతిష్టాత్మకంగా జూన్ ఏడవ తేదీ నుంచి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఆరు జిల్లాలలో ఈ ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. గతంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే విజయవాడ కేంద్రానికి వెళ్లాల్సి ఉండేది అన్నారు. కానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి ఆయా జిల్లాలలోనే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా పూర్తిగా డిజిటలైజేషన్ చేస్తున్నామని దీని ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవాడకు రావాల్సిన అవసరం కూడా లేని విధంగా ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా ఐరిష్, సిగ్నేచర్, వేలిముద్రల ఆధారంగా ఇప్పుడే రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రత్యేకంగా వాట్సాప్ ద్వారా సేవలను అందుబాటు లోకి తీసుకువచ్చేందుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇందులో తలెత్తే వివిధ రకాల సాధకబాధకాలను పరిశీలించి ముందుకు వెళతామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్న వారికి అవసరమైతే రిజిస్టర్ పోస్టు ద్వారా అందించే ప్రక్రియ జరుగుతోందన్నారు. వైద్యుల నిర్లక్ష్యం వారిపై వచ్చే అనేక ఆరోపణల నేపథ్యంలో వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక గవర్నన్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. వాటిలో వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు ఎథిక్స్ కమిటీ ఏర్పాటు ద్వారా వారు సత్వరమే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కోర్టుల ద్వారా, లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సైతం ఎథిక్స్ కమిటీ పరిశీలించి సత్వరమే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియను అక్టోబర్ వరకు గడువు ఉన్న వాటికి కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంబిబిఎస్ లో ప్రత్యేకంగా గోల్డ్ మెడల్ వ్యవహారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని దీని ద్వారా వైద్యులలో ప్రామాణికత మరింతగా పెరుగుతుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నామని ఆయన స్పష్టం చేశారు.

### ఫారిన్ మెడికల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

రాష్ట్రం నుంచి వివిధ దేశాలలో మెడిసిన్ విద్యను పూర్తి చేసిన వారికి తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నామని ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ దగ్గు మాటి శ్రీహరి రావు తెలిపారు. వీటికి సంబంధించి 2023 వ సంవత్సరం మేలో ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. నవంబర్ వరకు తొలి మ్యాచ్ ముగిసిందని, 2024 ఏప్రిల్ నుంచి జనవరి 2025 వరకు విభాగాల వారీగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 476 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యకు ఉక్రెయిన్ యుద్ధం, కోవిడ్ లో తలెత్తిన అంతరాయమే ప్రధాన కారణమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన సూచనల మేరకు ఆయా దేశాలలో తలెత్తిన అనేక ఇబ్బందుల నేపథ్యంలో ప్రస్తుతం కొంతమేర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వైద్య విద్యను అందించే దిశగా కృషి జరుగుతోందని తెలిపారు. ఎన్ఎంసి అందించిన రెగ్యులేషన్స్ ప్రకారమే ఈ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీటిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధికంగా చైనా, ఫిలిప్పీన్స్, ఉక్రెయిన్, రష్యా దేశాలకు సంబంధించి ఎంబీబీఎస్ కోర్సులను పూర్తి చేసిన అభ్యర్థులు ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన సూచనలతో వాటికి అనుగుణంగా నిబంధనలను పాటించి పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా దేశాలలో విద్యను అభ్యసించి వెళ్తున్న వారు తప్పనిసరిగా పూర్తి సమాచారంతో వెళ్లాలని తెలిపారు. ఏజెంట్స్ ను ఆశ్రయించకుండా ఎలాంటి తప్పిదాలు లేకుండా పూర్తిస్థాయిలో కోర్సులను పూర్తి చేస దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గో అక్రమ రవాణాను అడ్డుకోవడంలో ప్రజలు సహకరించాలి..

### విశ్వహిందూ పరిషత్ సభ్యుల పిలుపు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలో తరచుగా గోవుల అక్రమ రవాణా జరుగుతోందని, ఈ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ప్రజలు కూడా తమ వంతుగా సహకారం అందించాలని విశ్వహిందూ పరిషత్ రాయదుర్గం శాఖ అధ్యక్ష, కారదర్శులు దేవరెడ్డిపల్లి రాజేష్, మద్దిలేటి సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గత మూడురోజుల (9వ తేదీ, బుధవారం) క్రితం అక్రమంగా రవాణా చేస్తున్న 7 గోవులు, 10 ఎద్దులను స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు వారు తెలిపారు. పోలీసులు కూడా అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, ఆవులను గోశాలకు తరలించారన్నారు. అయితే అక్రమ రవాణాదారులకు స్థానికంగా ఉన్న కొంతమంది సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. విహెచ్పీ సభ్యులు ఎప్పుడు అక్రమరవాణా ఆవులను పట్టుకున్నా, వారు రంగప్రవేశం చేసి, అక్రమ రవాణాదారులకు వంతపాడుతున్నారని ఆరోపించారు. అంతే కాకుండా తరచుగా వెశుతున్నాయి కదా, పట్టుకోండి, కట్టడి చేయండి అని సవాల్ విసురుతున్నారని తెలిపారు. కావున తరచుగా గోవులను అక్రమ రవాణా చేస్తున్న విషయం తెలిస్తే ప్రజలు కూడా అడ్డుకుని విశ్వహిందూ పరిషత్ సభ్యులకు గాని, పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని వారు కోరారు. అలాగే పోలీసులు కూడా అక్రమ రవాణా దారులకు సహకరిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి ,చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పీ కోశాధికారి మూదుగుండె మల్లికార్జున, గోరక్షక దళం కన్వీనర్ కేడిమి ప్రశాంత్, మఠమందిర్ ప్రముఖ్ పేర్మి శ్రీనివాసులు, సనాతన హిందూ సేవాసమితి అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి బీఎన్ టీ వెంకటేశులు, కమిటీ సభ్యులు వగ్గా అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాయంలేని వైద్య సేవలే లక్ష్యం

### – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎలాంటి అంతరాయం లేని వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలిపారు. శనివారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అల్ట్రా సౌండ్ ఎక్స్ రే విభాగాలలో విద్యుత్ సరఫరా లో ఏర్పడిన అంతరాయం వల్ల అసౌకర్యం ఏర్పడిందని ఆయన తెలిపారు. దీంతో దానిని వెంటనే పరిష్కరించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మరింత మెరుగైన వైద్య సేవలను అందించే క్రమంలో హై టెన్షన్ విద్యుత్ సరఫరా ఏర్పాటుకు సంబంధించి పనులు, 70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న విశ్రాంతి ధామం నిర్మాణానికి సంబంధించి పనులు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి రోగులు తగిన సహకారం అందించాలని ఆయన కోరారు. రోగులు సంయమనం పాటించాలని సూచించారు.

## అనంతపురం తపోవనంలో దారుణం

### బాలికపై పక్కింటి వ్యక్తి వికృత చేష్టలు, ఫోక్సో కేసు నమోదు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం 4 పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తపోవనంలో 9వ తరగతి విద్యార్థి నీ,పై పక్కింటి వ్యక్తి, తాకరాని చోట తాకి ఇబ్బందులకు గురి చేశాడు ,,ఆ బాలిక తీవ్ర ఆవేదన చెంది, తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పింది, తల్లిదండ్రులు ఆ వ్యక్తిని నిలదీసి తీవ్రస్థాయిలో మండిపడ్డారు,, స్థానికంగా ఉన్న నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ..నాలుగో పట్టణ ఎస్సై ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ కొనసాగించారు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు ఫోక్సో కేసు నమోదు చేసి విచారణ కొనసాగించారు. నిందితుడిని రిమాండ్ కి తరలించారు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలియజేశారు.

## సింగల్ విండో అధ్యక్ష, డైరెక్టర్లకు తెదేపా నాయకుల అభినందనలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : నామినేటెడ్ పదవులు భర్తీలో భాగంగా నల్ల మాడ మండల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్ష, డైరెక్టర్లను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డిలు ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగానే సింగిల్ విండో అధ్యక్షులుగా గడ్డం రమణారెడ్డి, డైరెక్టర్లుగా దొన్నికోట గ్రామానికి చెందిన ఎనుముల చిన్నగంగులప్ప నాయుడు, పేమ నకుంటపల్లి తండాకు చెందిన నాగే నాయక్ లను ఎంపిక చేయడం పట్ల నల్లమాడ తెదేపా నాయకులు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో కష్టపడి పని చేసే వారికి అధిష్టాన నాయకత్వం గుర్తించి పదవులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఈ ముగ్గురు మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలన్నారు. అభినందన తెలియ జేసిన వారిలో డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు, మాజీ సింగల్ విండో డైరెక్టర్లు నరసింహులు, దొన్నికోట పచ్చర్ల వెంకటరమణ, పెద్దప్ప య్య నాయుడు, పచ్చర్ల వెంకటరమ నాయుడు, పుట్ల రవీంద్ర, తెలుగు యూత్ నాయకులు ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొండే రంగారెడ్డి, పల్లపు శ్రీరాములు, ప్రసాద్ నాయుడు, శివరాం నాయుడు నాయుడు, చెన్నకేశవులు, బిజెపి గంగులప్ప లు అభినందనలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

## నేడు గ్రామ సచివాలయ ఏయన్‌యంలకు రికౌన్సెలింగ్

అనంతపురం, మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లా లో వివిధ గ్రామ సచివాలయాల లో ఏ .యన్ .యం ,లుగా పనిచేస్తున్న వారికి గత 30 వ తేదీ న జరిగిన బదిలీల కౌన్సిలింగ్ ను రద్దుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి తిరిగి రికౌన్సలింగ్ ఆదివారం (13/07/2025)ఉదయం నుంచి సచివాలయ ఏ యన్ యం లకు ఆన్ లైన్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి వారి సీనియారిటీ ప్రకారం స్థానాలను వారు కోరుకొను సచివాలయం లను కేటాయించడం జరుగుతుంది అని తెలిపారు కావున ఉమ్మడి జిల్లాలో ఉన్న సచివాలయ ఏయన్‌యం లు ఆయా పరిధిలో వుండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో స్థానిక డాక్టటర్స్ తో పాటుగా ఆన్‌లైన్‌లో కౌన్సిలింగ్ కు తప్పక హాజరు కావాలని డియంఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి తెలిపారు.

## డ్రైవర్ రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం




మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని సింహగిరి ఫోర్ వీల్ డ్రైవర్స్ అండ్ ఓనర్ అసోసియేషన్ యూనియన్ లో సభ్యుడైన డ్రైవర్ రమేష్ గత 15 రోజుల కింద మరణించడం తో యూనియన్ లోని సభ్యులు ఆయన కుటుంబానికి అండగా నిలుస్తూ శనివారం కుటుంబ సభ్యులకు యూనియన్ తరపున ఏడు వేల ఐదు వందల రూపాయలను ఆర్థిక సాయం గా అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ, సింహగిరి ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ లో సభ్యుడైన రమేష్ మరణం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబానికి యూనియన్ సభ్యులు అండగా నిలిచి, ఆ కుటుంబానికి ఆర్థికంగా సహకరించిన యూనియన్ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ,. హనుమంతే గౌడ,. నాగేంద్ర, నంద,. నెమలిగుట్ట నరసింహులు,. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలకు

# డిప్యూటీ సూపరింటెండెంట్‌లు బాధ్యత చేపట్టాలి

### – ప్రతిరోజు హెచ్వోడీల పర్యవేక్షణ అవసరం – డిప్యూటీ సూపరింటడెంట్‌లకు కీలక ఉత్తర్వులు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో భాగంగా డిప్యూటీ సూపరింటెండెంట్ లు కీలకంగా వ్యవహరించాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిధిలో ఉన్న డిప్యూటీ సూపరింటెండెంట్ లకు ప్రతిరోజు ఆసుపత్రి పర్యవేక్షణ తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయా విభాగాలకు సంబంధించిన వైద్య అధికారులు వారాలవారీగా వారికి విధులను కేటాయించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఆయా వైద్య విభాగాలకు సంబంధించిన ఉన్నతాధికారులు తప్పనిసరిగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇందులో భాగంగా సోమవారం సుబ్రహ్మణ్యం, మంగళవారం రవికుమార్, బుధవారం భీమసేన ఆచారి, గురువారం శ్రీనివాస శౌరి, శుక్రవారం కిషోర్ కుమార్, శనివారం శ్రీనివాసులు వైద్య విభాగ అధికారులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిని పర్యవేక్షించి ఆయా విభాగాలలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీయాలని సూచించారు. వైద్య సేవలను అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించిన రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహించిన వారిపై చర్యలకు సిఫారసు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పేద రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను కీలకంగా వ్యవహరించాలని ఆదేశించారు.

## బాలికలను ఉన్నత చదువులు చదివించండి...

# ఉజ్వాల భవిష్యత్‌ను అందించండి

### – బీసీ బాలికల వసతి గృహ విద్యార్థినిల తల్లితండ్రుల సమావేశంలో డి.డి కుష్బు కొఠారి
### – తాడు లాగుడు పోటిల్లోని విద్యార్థులను ఉత్సాహపరిచిన డి.డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బాలికలను చిన్న వివాహాలు చేసి చదువుకు, ఉజ్వల భవిష్యత్‌కు దూరం చేయవద్దని వారి తల్లితండ్రులకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి సూచించారు. శనివారం నగరంలోని గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ ఆవరణంలో ఉన్న బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిల తల్లితండ్రుల సమావేశం వార్డెన్ మాదవి ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కుష్బు కొఠారి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఉంటూ చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతొందని కొనియాడారు. బాలికల తల్లితండ్రులు కూడా తమ పిల్లలను బాగా చదివించి.. ఉన్నత స్థాయికి చేరుకులానే అన్ని విధాలా అండగా నిలవాలని సూచించారు. బాలికలు కూడా ప్రభుత్వం అందించేలా పథకాలను సద్వినియోగం చేసుకుని.. తమతల్లితండ్రులు, ఉపాధ్యాయులు, వార్డెన్లకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతపురము ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి మాట్లాడుతూ విద్యార్థినిల తల్లితండ్రులు తమ పిల్లల లక్ష్యాలు, అలోచనలకు అనుగుణంగా వారి ఎదుగులకు సహకరించాలని, ఆడపిల్ల అనే భావనను తొలగించి తమ పిల్లలను చదువుల్లోనూ, క్రీడాల్లోనూ రాణించేలా ప్రొత్సాహించాలని సూచించారు. గత ఏడాది ఈ బాలికల వసతి గృహంలో 50 మంది పదవ తరగతి విద్యార్థినిలు పరీక్షలు రాస్తే 45 మంది ఉత్తీర్ణుల య్యారని, అందులో 9 మంది విద్యార్థినిలు 500కు పైగా మార్కులు సాధించారని కొనియాడారు. అనంతరం విద్యార్థినిల తల్లితండ్రులకు ఆటపోటిలను నిర్వహించారు. ఈ ఆటపోటిల్లో డి.డి కుష్బు కొఠారి సైతం తాడులాగుడు పోటిల్లో పాల్గొని విద్యార్థినిలను, తల్లితండ్రులను ఉత్తేజపరిచారు. విజేతలకు బహుమతులను పంపిణి చేశారు. డి.డి తన సొంత డబ్బుతో విద్యార్థినిలకు ఆట వస్తువులను అందచేశారు. పది ఫలితాల్లో 500 మార్కులు పైగా సాధించిన విద్యార్థినిలను సన్మానించారు. అనంతరం వసతి గృహా విద్యార్థులు, వారి తల్లితండ్రులతో కలసి డి.డి, ఏబీసీడబ్ల్యూవోలు అక్కడే భోజనం చేశారు.



## శంకరగల్లు గ్రామంలో సుపరిపాలన – తొలి అడుగు కార్యక్రమం

### – హాజరైన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

గుడిబండ, మేజర్ న్యూస్: తెదేపా జాతీయ అధ్యక్షులు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని శంకరగల్లు గ్రామంలో శనివారం సుపరిపాలన–తొలి అడుగు కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో నాయకులు చేపట్టారు.. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వ సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.. గ్రామంలో గత ఏడాదిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కై చేపట్టిన చర్యలను ప్రజలకు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అందుతున్నాయా, పెన్షన్లు అందుతున్నాయా? రేషన్ అందుతుందా? వంటి విషయాలపై ప్రజలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలను అదేవిధంగా మడకశిర అభివృద్ధికి తీసుకోబోయే చర్యలను ప్రజలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, గుడిబండ మండల కన్వీనర్, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వచ్ఛ హిందూపురం కార్యక్రమం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్వచ్ఛ హిందూపురం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యుగంధర్ ( చింటూ) భార్గవ్, ప్రవీణ్, అశోక్, అమన్, నాగేంద్ర, రాజు శీనా, అమీన్, రోహన్ ఖయ్యూం, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



### ఇంటింటికీ నడిచే పాలన మనది

# మేమే వస్తాం, వింటాం, పరిష్కరిస్తాం

**- రాజకీయాలకు అతీతంగా సేవే మా ఏకైక మార్గం**
**- మంత్రి ఎస్ కే వై, పరిటాల, చిలకం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూటమి నాయకులు పరిటాల శ్రీరామ్ చిలకం మధుసూదన్ రెడ్డి తో కలిసి చేపట్టిన పాదయాత్ర రెండో రోజు శనివారం ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. 18వ వార్డు రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర 19వ వార్డు ఇందిరా నగర్, 20వ వార్డు పీఆర్టీ వీధి వరకు సాగింది. గడప గడపకీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, అధికారులతో కలసి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ప్రజలలో విశ్వాసాన్ని నింపింది.

ఈ పాదయాత్రలో శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానమ్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇందిరా నగర్ ప్రాంతంలోని ఓ లాండ్రీ దుకాణం వద్ద మంత్రి స్వయంగా ఇస్త్రీ పెట్టె పట్టుకుని అక్కడి నివాసితుని చొక్కాను ఇస్త్రీ చేసి తాను పేదల పక్షాన ఉన్నారని నిరూపించారు. అలాగే టిడికో హౌసింగ్ లబ్ధిదారులకు ఇళ్లు ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ పాదయాత్రలో భాగంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, గత ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు దక్కిన విజయాన్ని జూన్ నెలలోనే దీపావళి వచ్చిందన్నట్లుగా పేర్కొన్నారు. అటవిక పాలనకు ముగింపు, ప్రజలకోసం పనిచేసే పాలనకు ఆరంభం అంటూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నాయకత్వం, పవన్ కళ్యాణ్ సహకారం, నరేంద్ర మోదీ, మద్దతుతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను ప్రజలముందు ఉంచారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానమ్, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు సుధాకర, టిడిపి నాయకులు కత్తుల బాబ్జి, కత్తుల సునీత, బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు, నాయకులే పార్టీకి మూల స్తంభాలు

**- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి పార్టీకి కార్యకర్తలు నాయకులే మూల స్తంభాలు అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి స్వగృహంలో ఇటీవల వైఎస్సార్సీపీ మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన చందమూరి నారాయణరెడ్డి కు, 37వ వార్డు ప్రజలు కార్యకర్తలు, పట్టణంలోని కౌన్సిలర్లు, సీనియర్ జూనియర్ నాయకులు కలిసి హర్షం వ్యక్తం చేస్తూ ఇంతటి పదవిని నాకు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతూ గజమాలతో ఘనంగా సత్కరించారు. చందమూరి నారాయణరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఆవిర్భావము నుండి తాను కార్యకర్తగా మున్సిపల్ వైస్ చైర్మన్గా, మున్సిపల్ కౌన్సిలర్గా ధర్మవరం ప్రజలకు సమస్యలపై పోరాటం సరిపి ఎన్నో విజయాలను సాధించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయి పదవి ఇచ్చి ప్రోత్సహించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మున్సిపల్ విభాగం అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురవేస్తానని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు కూడా నిరుత్సాహపడరాదని, ప్రజలు మన వెంట ఉన్నారని వారు ధైర్యం చెప్పారు. ప్రజా సేవయే పరమావిధిగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు పంపిణీ చేసు మరోసారి చెందమూరి నారాయణరెడ్డి కి హర్షమును వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బాల్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాసపల్లి సాయికుమార్, రంగస్వామి, బాలం గోపాల్, కత్తే పెద్దన్న, రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, మిద్దె మల్లికార్జున, రామలింగం గౌడ్ చిన్న నారాయణరెడ్డి బాల నరసింహులు, కడవల ఈశ్వర్, బొమ్మన, మద్దిలేటి, జింక కంబగిరి, చెన్న ప్రసాద్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

**పార్టీ నాయకులంతా దీనిని బాధ్యతగా తీసుకోవాలని సూచన**

**తాడిమర్రి ,మేజర్ న్యూస్** మండలం లోని శివంపల్లి గ్రామంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ శనివారం సుపరిపాలనకు తోలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు తెదేపా నాయకులు, కాలని వాసులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనక్కు తగ్గడం లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు.. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చేసింది చెప్పుకోవడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఇది మంచి అవకాశం అన్నారు. ప్రస్తుతం ప్రజలు చెబుతున్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తామన్నారు. తొలి ఏడాదే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించారని.. ఇంకా నాలుగేళ్లలో చేయాల్సింది చాలా ఉందన్నారు. ఇందుకు ప్రజల సహకారం కావాలని శ్రీరామ్ అన్నారు. మరోవైపు తాడిమర్రి మండలంలోని నాయకులతో శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. సుపరిపాలన కార్యక్రమం గ్రామాల్లో ఏ విధంగా సాగుతోందని ఆరా తీశారు. ఇంటింటి కి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ కుచి రాము , టిఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్షవర్ధన్ , మండల నాయకులు పక్కిరారెడ్డి , పిన్నదర్రి విశ్వనాథ్ , మర్రిమకులపల్లి జనార్ధన్, నిడిగల్లు భూషణ్ , చంద్ర శేఖర్ , కునుకుంట్ల శ్రీనివాసరెడ్డి , ఎల్లప్ప , ఒబిలేసు తాడిమర్రి భాస్కర్ గౌడ్ , పక్కిరిగాల్ల గణేష్ , ఆర్య వైశ్య నాయకులు ప్రసాద్ మ్ గంగాధర్ , ప్రవీణ్ వినోద్ కుమార్ , ప్రజ్వాల్ మండల యువ నాయకులు అల్లే కుల్లాయి రెడ్డి , తెదేపా కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు . ఎస్ ఐ కృష్ణ వేణి , సిబ్బంది బందోబస్త్ నిర్వహించారు .



## చంద్రబాబుతోనే రాష్ట అభివృద్ధి సాధ్యం




**రొద్దం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రొద్దం టీం పరిశీలికులు పుల్లప్ప చౌదరి తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అభివృద్ధిని వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ గుత్తా రమేష్, మాజీ ఎంపీటీసీలు చంద్రశేఖర్, చెన్నకేశవులు, రమేష్, దాసరి కనుమప్ప, చంద్రమోహన్, అక్బర్ పెచ్చికల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం కళాకారిణికి ఘన సన్మానం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన కళాకారిణి, రచయితగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతూ గిన్నిస్ బుక్ హోల్డర్ గా ఉన్న సోమిశెట్టి సరళ మరో సత్కారమును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెనాలిలోని ఆర్ ఎల్ పేటలో గల కళ్యాణ మండపంలో పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన నాలుగవ వార్షికోత్సవ వేడుకలకు సోమిశెట్టి సరళను ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచారు. రాష్ట్రంలో పదోన్నతి పొందిన, అవార్డులు స్వీకరించిన, పదవీ విరమణ చెందిన, నూతనంగా ఉద్యోగం పొందిన పద్మశాలి ఉద్యోగులకు అభినందన సత్కారంలో భాగంగా ధర్మవరం కళాకారిణి సోమిశెట్టి సరళను ఘనంగా సత్కరించడం జిల్లాకే మంచి గుర్తింపు తెచ్చింది. ఈ సందర్భంగా పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ సోమిశెట్టి సరళ కళాకారిణిగా, రచయితగా ఎంతో కృషి చేసిందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఆమె మంచి గుర్తింపు పొంది, ఎన్నో సత్కారాలు పొందడం నిజంగా గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. సోమిశెట్టి సరళ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం, జానపద గీతాలు, ఇతరత్రా నాట్య ప్రదర్శనలు చేయడంలో ఆమెకు ఆమె సాటి అని తెలిపారు. తదుపరి పివిడబ్ల్యూఏ అధ్యక్షులు శివరామకృష్ణ, అడిషనల్ కమిషనర్ ఐటీ శాఖ హైదరాబాద్ కోటేశ్వరి, రాయలసీమ యూనివర్సిటీ కర్నూల్ వైశాన్సులర్ వెంకట బసవరావు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఆర్థిక శాఖ డిప్యూటీ కార్యదర్శి రామతీర్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ నాగేశ్వరరావు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ విద్యాసాగర్ విజయవాడ వారి చేతుల మీదుగా ఘనంగా సోమిశెట్టి సరళను సత్కరిస్తూ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం కళాకారులు సోమిశెట్టి సరళకు శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.

## భక్తి శ్రద్ధలతో పెద్ద సరిగెత్తు కార్యక్రమం



తాడిమర్రి, మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని మసీదు వీధిలో శనివారం చిన్న పీర్ల పం డుగ సరిగెత్తు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అలీ పేర్లకు ప్రత్యేక అలంకరణ చేసి పలు రకాల పుష్పాహారాలతో అలంకరించాడు అనంతరం స్వామివారికి పానకం నివేదన చేసి చక్కెర చదివింపులు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి చదివింపులు కార్యక్రమం నిర్వహించారు అనంతరం వచ్చిన భక్తాదులు పెద్ద ఎత్తున అగ్నిగుండం ఏర్పాటు చేసి పెద్దపెద్ద మొద్దులు వేసి తమ భక్తిని చాటుకున్నారు చిన్న పిల్ల పండుగ మత సామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తోంది ఆదివారం నాడు పీ ర్లు జలధి కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు ముత్తవల్లి తెలిపారు ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని ధర్మవరం మండల టిడిపి నాయకులు ముచ్చురామి కృష్ణ పేర్కొన్నారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం ధర్మవరం మండలం ముచ్చురామి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, అందించిన పథకాల గురించి వివరించారు.ఇంకా నాలుగేళ్ల కాలంలో దేశం లో ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా ప్రజలకుమరిన్ని పథకాలు అందించడంతో పాటు అభివృద్ధిని పరుగులు పట్టిస్తారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్సిక్స్ హామీలను నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వార్డుల్లో ఏ సమస్యలున్న నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాస్కర్, రాము, ప్రకాష్, నరసింహులు, అనిల్, రవిచంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపల్లి సింగిల్ విండో అధ్యక్షులుగా బోయపల్లి బొల్లం శివారెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని అల్లా పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా టిడిపి సీనియర్ నాయకులు బోయపల్లి శివారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే సొసైటీ డైరెక్టర్లుగా మద్దకవారిపల్లి బాలు, సున్నంపల్లి నారాయణప్ప నియమించారు. నూతన అధ్యక్షుడు శివారెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవలు అందించానని, తన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి తనకు సింగిల్ విండో అధ్యక్షునిగా ఎంపిక చేసిందన్నారు. ఈ పదవి నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. నా ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ గా ఎంపికైన బోయపల్లి శివారెడ్డికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రొళ్లలో సుపరిపాలన.. తొలిఅడుగు కార్యక్రమం..



రొళ్ల మేజర్ న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలన–తొలిఅడుగు కార్యక్రమం మడకశిర నియోజకవర్గంలో పండుగ వాతావరణం కొనసాగుతోంది మడక శిర ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎం.ఎస్.రాజు శనివారం రొళ్ల మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా..అయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన ప్రభుత్వ సంక్షేమ పతకాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ సవ్యంగా అందుతున్నాయా లేదా అన్న విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు మరియు ప్రజా సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టారు సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల ప్రజలు కన్వీనర్లు,మార్కెట్ చైర్మన్ క్లస్టర్లు,యూనిట్ బూత్ ఇన్చార్జులు,మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూపురం వాసి యోగా శంకర్‌కు డాక్టరేట్ ప్రదానం



హిందూపురం, మేజర్ న్యూస్ పట్టణంలోని టీచర్స్ కాలనీ వి.ఎస్. శంకర్ నారాయణ మూర్తి(57) అలియాస్ యోగా శంకర్ గత 25 సంవత్సరాల నుండి యోగా,ఫిజియో థెరఫీ, పర్యావరణ కాలుష్య నివారణార్థం ప్రతినిత్యం వైదిక పద్ధతిలో యజ్ఞం నిర్వహిస్తూ అనేకమంది కి యజ్ఞ ప్రక్రియ విద్యను నేర్పిస్తూ సమాజంలో తనదైన శైలిలో ముందుకు వెళ్తూ మానవ సేవయే మాధవసేవ అని భావిస్తూ వైద్యులకు కూడా అంతు చిక్కని మానసిక ,శారీరక రుగ్మతలతో బాధపడుతున్న అనేక మందికి యోగ ద్వారా రోగ నివారణ చేస్తూ, అనేక మందిని ఈ మార్గంలో కి ప్రేరేపిస్తూ చేస్తున్న సేవలను గుర్తించి మనం ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ వారు ఈ నెల 11 న హైదరాబాదులో మనం ఇంటర్నేషనల్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి కార్యదర్శి శ్రీరామ్ మూర్తి చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగా శంకర్ సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేసినందుకు హిందూపురం వాసులు ,అనేక శాఖల అధికారులు ,రాజకీయ నాయకులు, సమాజ సేవకులు, పర్యావరణ వేత్తలు, యోగా అధ్యాపకులు, వారి మిత్రమండలి , వారి శిష్యులు అదేవిధంగా రిటైర్డ్ సిరికల్చర్ అధికారి దేవాంగం శంకరప్ప, డాక్టర్ సంధ్యారాణి, ఉపాధ్యాయుడు మల్లికార్జున రెడ్డి, జగదీష్, మృత్యుంజయ మొదలగువారు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం

కదిరి, మేజర్ న్యూస్: ఉత్తమ జర్నలిస్టు భారత సేవ రత్న పురస్కారం, పలు అవార్డులు అందుకున్న రచయిత, సీనియర్ జర్నలిస్టు టిడి జయరాం రెడ్డి కి శనివారం ధన వర్షిణి చెక్కగానుగ ఆయిల్స్ అండ్ నేచురల్ ప్రొపోరైటర్ మాజీ జర్నలిస్ట్ కే. హరి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్లె రామలింగారెడ్డి, సమాచార చట్టం అధ్యక్షులు శ్యాం కుమార్, ఊచర్ల రామచంద్ర, కుళ్లా యప్ప, శ్రీనివాస్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భం గా వక్తలు మాట్లాడుతూ జయరాం రెడ్డి అందుకున్న అవార్డులు గురించి వివరించారు. ధనవర్షిణి చక్కగా ఆయిల్స్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత జయరాంరెడ్డికి సన్మానించడం అభినందనీయం, ఆనందదాయకం అన్నారు.




## ఘనంగా హిందూపురంలో పేపర్ సంచుల దినోత్సవం

### – 500మందికి పేపర్ బ్యాగులు పంపిణీ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పేపర్ సంచుల దినోత్సవం సందర్భంగా శనివారం పాత్రికేయులు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ వినియోగ దారుల కు పేపర్ సంచులు అందించడం జరిగింది. పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్, మార్కెట్ కూడలిలో, పరిగి బస్టాండులో నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ లో వ్యాపారస్తులకు, వినియోగదారులకు, ప్రజలకు ప్లాస్టిక్ ను నివారించండి పేపర్ బ్యాగులను వాడండి – ఆరోగ్యంగా ఉండండని అవగాహన కల్పిస్తూ ప్రజలకు 500 పేపర్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మార్గదర్శి మాళప్ప మాట్లాడుతూ పాత్రికేయులు నాగరాజు గత కొన్ని సంవత్సరాల నుండి వివిధ అనేక రకమైన సేవా కార్యక్రమాలు చేపడుతూ 27 సార్లు రక్తదానం చేశారన్నారు. పాత్రికేయులుగా తన వృత్తినీ కొనసాగిస్తూ సామాజిక సేవ చేయడానికి తనవంతుగా



ఎప్పుడు ముందుండి ప్రజల మన్నలను పొందుతున్న నేటి దినపత్రిక సూర్య టౌన్ రిపోర్టర్ నాగరాజుకు అభినందనలు తెలిపారు. అలాగే మున్సిపల్ శా నిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, పాత్రికేయులు చాంద్ బాషా, నాగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

### – 201 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం..

హిందూపురం మేజర్ న్యూస్: – స్థానిక పట్టణంలోని అప్డేట్ పోలీస్ స్టేషన్ లో శనివారం డి ఎస్పి కే.వీ.మహేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలోని కిరికెర గ్రామపంచాయతీ వెంకటాద్రి లేఅవుట్ లో గత నెలలో సంచలనం రేపిన ఇంటి దోపిడి కేసును చేదించి 18 లక్షల బంగారం, ఓ ద్విచక్ర వాహనం, కారు ను స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వివరాల్లోకెళితే శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం అప్గ్రేడ్ పోలీసులు రూరల్ మండలం కిరికేరి గ్రామ ప్రాంతంలో ఇంటిలో చొరబడి కుటుంబ సభ్యులను బెదిరించి సుమారు 18 లక్షల విలువ చేసే బంగారం ఐదుగురు నిందితులు దోచుకుని వెళ్లారు . ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు హిందూపురం అప్గ్రేడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. టెక్నికల్ క్లూస్ ఆధారంగా దోపిడీకి పాల్పడిన నిందితులని గుర్తించారు. ధర్మవరానికి చెందిన షేక్ ఖాజా పీరాను శనివారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి 18 లక్షల విలువచేసే



బంగారు ఆభరణాలు, ఒక కారు బైకు స్వాధీనం చేసుకొని నిందితున్ని కోర్టులో హాజరపరిచినట్లు డి.ఎస్.పి మహేష్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తోపాటు సిఐలు ఆంజనేయులు, కరీం బాషా, రాజగోపాల్ నాయుడు, జనార్ధన్, ఎస్సైలు నరేంద్ర, మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



మడకశిర, మేజర్ న్యూస్ :వైస్సార్సీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమం వద్ద శనివారం వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆశ్రమంలో కేక్ ను కట్ చేసి అక్కడకు వచ్చిన వారికి పంచిపెట్టారు. అనంతరం ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పాలు, బ్రెడ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిరెడ్డి, తాలూకా యూత్ వింగ్ అధ్యక్షులు శేషాద్రి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ, చేనేత అధ్యక్షులు మంజునాథ్, టౌన్ కన్వీనర్ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు జి.ఎం.గోపి, ఆమిదాలగొంది సర్పంచ్ అంజన్ మూర్తి, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, టౌన్ కార్యదర్శి చంద్రశేఖర్, కో కన్వీనర్ ధను, సీనియర్ నాయకులు జిల్లెడుగుంట మంజునాథ్, లక్ష్మీనా రాయణ, నాగభూషణ్ రెడ్డి, టీడీపల్లి రంగనాథ్, శ్రీరామరెడ్డి గుండుమల నగేష్ , జేబీవుల్లా, నరసింహులు, వెంకటేష్, రాజేంద్ర, శశి. తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీను విజయవంతం చేయండి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా క్యూఆర్ కోడ్ ను ప్రజల్లోకి తీసుకు వెళ్లే కార్యక్రమానికి కదిరి వైయస్సార్సీపి ఇంచార్జ్ బిఎస్ మక్బూల్ అహ్మద్ లతోపాటు కదిరి ముఖ్య నాయకులు అతిథులుగా పాల్గొంటారని. కార్యక్రమం మండల కన్వీనర్ నివాసం నుండి ప్రారంభమగునని కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఏం రవికుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగు వంద శాతం పూర్తి

మడకశిర మేజర్ న్యూస్: మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మడకశిర పట్టణం.188వ బూత్ నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మడకశిర పట్టణంలోని నూతన ఎస్సీ కాలనీ నందు 380 ఇళ్లకు వెళ్లి వంద శాతం విజయవంతం చేసిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్,వైజాగ్ రమేష్, కోబూత్, ఇంచార్జ్,శ్రీకాంత్,వార్డ్ అధ్యక్షులు,తలమర్ల రవి, తెదేపా సీనియర్ నాయకులు. యర్ర శీను,సి, నారాయణప్ప,వైవి నాగరాజు, గంగాధరప్ప, రామప్ప,మంజునాథ్ ఈశ్వర్,మారుతి,ప్రకాష్ పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం

## - 7వ రోజు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలు కొనసాగించిన ఎమ్మెల్యే కందికుంట

## - ఇంటింటా పర్యటిస్తూ.. సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే

కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇంటింటికి సంక్షేమాన్ని అందిస్తూ సుపరిపాలన కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 18 వ వార్డు పరిధిలో కార్యక్రమాన్ని కొనసాగించారు. కందికుంట వెంకట ప్రసాద్ కార్యక్రమానికి సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా బాహావుద్దీన్ ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఇంటింటికి అందుతున్న సంక్షేమం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి.. నియోజకవర్గ అభివృద్ధి ని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం కొనసాగిందని, వ్యవస్థలను నాశనం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవస్థలను పున ర్నిస్తూ.. సంక్షేమాన్ని కొనసాగిస్తు న్నారని



తెలియజేశారు. తల్లికి వందనం తో రాష్ట్రంలో చరిత్ర సృష్టించామని తెలిపారు. 62 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదును జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీయడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబం పథకాలతో లబ్ధి పొందాలని సూచించారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం చేయడం అమలు చేయడం జరుగుతుందని, ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలియ జేశారు. పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేయడంతో పాటు మరింత విస్తరించి.. అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అందుకు అనుగుణంగానే చర్యలు చేపట్టి అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే కందికుంటకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సందర్భంగా నే వార్డు పరిధిలో ఉన్న బీడీ మహిళ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే నిజాంవలి కాలనీలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు కే ఎస్ బాహావుద్దీన్, కౌన్సిలర్లు, వార్డు పరిధిలోని నాయకులు, బూత్ ఇంచార్జ్ లు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# లేపాక్షి శిల్పకళ మహాద్భుతం..

## - వీరభద్ర ఆలయాన్ని సందర్శించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమార్తె సురభి వాణి దేవి

## - ఘన స్వాగతం పలికి.. సత్కరించిన ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్

లేపాక్షి, మేజర్ న్యూస్ :ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శిల్పకళ ఆలయం మహా అద్భుత మని భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు కుమార్తె, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ సురభి వాణి దేవి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఆమె లేపాక్షి వీరభద్రాలయాన్ని సందర్శించారు. ఆమెకు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఘనంగా ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గైడ్ విరుపన్న ఆమెకు దేవాలయంలోని విశిష్టతను తెలియజే శారు.దేవాలయంలోని వేలాడే స్తంభం ఏడు చెరువుల నాగేంద్రుడు నాట్య మండపం వటపత్ర సాయి తదితర విషయాలను తెలుసుకున్నామే ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గా



ఎమ్మెల్సీ సురభి వాణి దేవిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్



లేపాక్షి ఆలయ విశిష్ఠతను వివరిస్తున్న ఆలయ అధికారులు

వీరభద్ర స్వాము లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసదాలు అందుకున్నారు. ఆలయంలోని ఆశీర్వాద మండపంలో ఆమెకు దేవాదాయ ధర్మాదాయ శాఖ తరఫున చైర్మన్ రమానందం ఘనంగా సత్కరించారు. అనంతరం ఏకశిలా నంది వద్ద దేవాలయం నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు.

# పంచాయతీ కార్యదర్శి సంజప్ప అంటే ఉన్నత అధికారులకు భయమా?

**అనంతపురం మేజర్ న్యూస్:** పంచాయతీ కార్యదర్శి విధులు బాధ్యతలు అనేవి గ్రామపంచాయతీ పరిపాలనలో కీలకమైనవి అయితే పరిగి మండల కేంద్రంలో గ్రేడ్ వన్ పంచాయతీ సెక్రెటరీ సంజప్ప విధులు నిర్వహిస్తున్నారు అయితే సారూ గ్రామపంచాయతీలు విధులు సక్రమంగా నిర్వహించడం లేదు దీనికి కారణం ఎంపీడీవో ఆఫీసులో ఇతను ఏమి చెబితే అదే ఎక్కడ చెత్త అక్కడే ఎక్కడపడితే అక్కడే .పారిశుద్ధ్య కార్మికులతో ప్లాస్టిక్ చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ సహాయంతో తరలించకుండా గార్మెంట్స్ పక్కనే నిప్పు పెట్టిస్తున్నాడు డ్రైనేజ్ లో పేరుకుపోయిన చెత్తని కొన్నిచోట్ల అలాగే నెలకొంది. చెత్త చెదారం పేరుకుపోయిన కథనాలు పత్రికల్లో వెలువడిన ఉన్నతాధికారులు వాటిని పంచాయతీ అధికారులకు సంబంధించిన గ్రూపులో పలానా సమస్యకు పరిష్కారం చూపించండి అని ఆ కథనాలను వాట్సాప్ లో పంపిస్తారు . ఒక కన్నుతో ఎంత దూరం చూడగలమో రెండు కళ్ళతో కూడా అంతే దూరం చూడగలము అనే సామెతకు వ్యతిరేకంగా ఎంత శుభ్రం చేపిస్తే మళ్లీ మళ్లీ చెత్త పెరుగుతుంది అని అటువైపు వెళ్లకూడదు గట్టి నిర్ణయం తీసుకున్నాడ అని స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు .మరో ముఖ్య విషయం ఏమిటంటే పైడేటి లో కూడా సారు విధులు నిర్వహిస్తున్నారు అక్కడ కూడా సచివాలయం పక్కనే ఉన్న డ్రైన్జీలో పారిశుద్ధ్యం పేరుకుపోయి0ది పట్టించుకోవడమే మానేశారు. ఇన్ని జరుగుతున్న డిపిఓ డి ఎల్ పి ఓ ఎంపీడీవో ఒక్క మాట కూడా అనకపోవడానికి కారణం ఏమై ఉంటుందా ఉన్నత అధికారులకు ఏమైనా భయభ్రాంతులకు గురి చేశాడా లేదంటే మరో రకంగా వారికి బహుమతుల రూపంలో అందిస్తున్నాడ అని స్థానికులు అయోమయంలో పడిపోయారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇతనికి ఒక మంచి స్నేహితుడు ఉండడంతో ఏం చేసినా కూడా వెనకేసుకొస్తున్నాడు.రెండు పంచాయతీలో ఫేస్ టు ఫేస్ సంజప్ప సారు పనితీరు గురించి ఎక్కడికి వెళ్లాలన్న ఓ సచివాలయ ఉద్యోగి పనులు మానుకొని ఇతని వెంటే ఉంటాడు ప్రజల మనసులో ఉన్న మాట కార్యక్రమం నేటి దినపత్రిక సూర్య నెట్వర్క్ ద్వారా మరికొన్ని వివరాలు మరో సంచికలో....


సూర్య
పరిగి రోడ్ల మీద ప్రవహిస్తున్న మురుగు నీరు



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు



# అనాటమీ పీజీ ప్రసన్నకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి

## - డాక్టర్ ప్రసన్న విజయం స్ఫూర్తిదాయకం

## - మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాల అనాటమీ డిపార్ట్మెంట్ ద్వితీయ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థి డాక్టర్ ప్రసన్న ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మంగళగిరిలో ఈ నెల 5, 6 వ తేదీలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనాటమీ వైద్యుల కాన్ఫరెన్స్లో పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించడం జరిగిందని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా తెలిపారు. ఈ సందర్భంగా అనాటమీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మర్యాదపూర్వకం గా కలిసి సర్టిఫికెట్, మెడల్, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనాటమే డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ అహ్మద్ పీరా, డాక్టర్ పద్మజ, డాక్టర్ సహజీర్, డాక్టర్ పునర్జీవన్ కుమార్, డాక్టర్ భాను, పోస్ట్ గ్రాడ్యు డాక్టర్లు తదితరులు పాల్గొని ప్రసన్నను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ షారన్ సోనియా మాట్లాడుతూ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు అన్ని విభాగాలలో పథకాలు సంపాదించడం కళాశాలకు గర్వకారణమని, మన అనంతపురం దేశస్థాయిలో మరిన్ని అవార్డులు తీసుకొచ్చేలా విద్యార్థులు కృషి చేస్తారని, వారిని ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తారని తెలిపారు.

# పెద్ద చెరువు ఇటుక బట్టికి మట్టి అక్రమ రవాణా

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పెద్దచెరువు నుండి మట్టిని ఓ ఇటికల బట్టి నిర్వాహకుడు యాద్దేవంగా అక్రమంగా జేసిబి టిప్పర్ల ద్వారా చెరువు మట్టిని తన ఇటికల బట్టికీ తరలిస్తుంటే సంబంధించిన అధికారులు పాలకులు చోద్యం చూస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. గోరంట్ల పట్టణ సమీపంలోని ఓ ఇటికల బట్టి నిర్వాహకులు అక్రమ సంపాదనే ధ్యేయంగా ఇటుకుల తయారీ కోసం యాద్దేవగా గోరంట్ల పెద్ద చెరువు నుండి ఎటువంటి అనుమతులు లేకుండ అక్రమంగా మట్టిని తన ఇటుకల బట్టి కోసం పట్టపగలే వాహనాలు ద్వారా పెద్ద ఎత్తున మట్టిని అక్రమంగా తరలిస్తున్నా వీటిని అడ్డుకునే నాథుడే కరువయ్యారంటూ రైతులు ఆవేదను వ్యక్తం చేస్తున్నారు. ఇటుకులను వేయడానికి నిర్వాహకులు ఇరిగేషన్ అధికారుల నుండి అనుమతి తీసుకొని మట్టి తరలించాలి. ఐతే ఇటీవల ప్రభుత్వం రైతులు తమ భూములకు మట్టిని తమ వ్యవసాయ భూములకు తోలుకోవచ్చు అంటూ చెప్పడంతో దీన్ని అలుసుగా తీసుకున్న అక్రమార్కులు రైతుల పేరుతో వ్యవసాయ భూముల కోసం అంటూ సంబంధించిన అధికారుల వద్ద చెరువు మట్టి తరలించేందుకు అనుమతులు పొందిన ముసుగులో దొంగ చాటుగా తమ అక్రమ వ్యాపారం కోసం ఓ ఇటుకల తయారుదారుడు తన ఇటికల బట్టి కోసం పెద్ద చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల వ్యాప్తంగా మట్టి అక్రమంగా రవాణా చేస్తున్న అధికారులు కానీ ఇటు పాలకులు గాని స్పందిచడం లేదన్న ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి మరోపక్క అక్రమ మట్టి



తరలింపు దారురులకు కొందరు అధికార పార్టీ నాయకులు అండదండలు అందిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి దీంతో అక్రమ మట్టి తరలింపుదారులు యాద్దేవంగా చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మట్టిరావనపై సంబంధిత అధికారిని వివరంకొరంగా బట్టి నిర్వాహకులకు ఎటువంటి అనుమతి ఇవ్వలేదని విచారించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే బుదిలి పంచాయితీ పాపిరెడ్డి పల్లి సమీపంలో వున్నా ఇటుకుల బట్టి నిర్వాహకులు గత కొన్ని రోజులుగా మట్టిని తరలించి నిల్వ చేసుకొన్నా అధికారులు పట్టించుకోలేదని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా సంబందించిన అధికారులు అక్రమ మట్టి తరలింపుకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల సంక్షేమమే మా లక్ష్యం- మంత్రి సత్యకుమార్

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని 18వ వార్డు గాంధీనగర్‌లో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తన పాదయాత్రను కొనసాగించారు. ప్రజల మధ్య నడుచు కుంటూ వెళ్లిన మంత్రి స్థానికుల నుండి సమస్యలు నేరుగా విన్నారు. వార్డులోని మహిళలు మరియు కాలనీవాసులు, రైల్వే గేట్ సమీప ప్రాంతంలో చెట్లు, చెత్త పేరుకుపోవడం వల్ల దుర్వాసన వ్యాపించడం, దోమల తీవ్రత పెరగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తో



వాపోయారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, రెండు గంటలలోపు అక్కడ జెసిబి వాహనం పంపించి చెత్తను పూర్తిగా తొలగింపజేశారు. ప్రజల ఆరోగ్యం తమకు ముఖ్యమని, ఇలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయబోమని మంత్రి గారు స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో పార్కును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాద యాత్రలో భాగంగా వచ్చిన ప్రజా విజ్ఞాపనను గంటల వ్యవధిలోనే పరిష్కరించినందుకు మంత్రిగారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% ప్రజల ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యత అని ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే దాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# దేవాలయాలపై కన్నేసిన దుండగులు

- హిందూ దేవాలయాలే లక్ష్యమా?

**గతంలో రాయదుర్గం నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో రథోత్సలపై, ఆలయాలలో చోరీ - సీసీ కెమెరాల పర్యవేక్షణ శూన్యం- అధికారుల నిర్లక్ష్యంతో హిందూ దేవాలయాలపై కన్నేస్తున్న అపరిచిత దుండగులు**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం లో హిందూ దేవాలయాలపై కన్నేస్తున్న దుండగులు... గతంలో పలు ప్రాంతాల ఆలయాల్లో చోరీలు జరిగినప్పటికీ సీసీ కెమెరాల పర్యవేక్షణ అంతంత మాత్రం ఉండడంతో అర్ధరాత్రి వేళల చీకటి ఒప్పందాలపై దుండగులు హిందూ దేవాలయాలపై కన్నేస్తున్నారు.. కొటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే కణేకల్ మండలంలోని హనకనహాల్ గ్రామంలో రాజకీయ కక్షలతో, గ్రామానికి సంబంధించిన పలువురు సీతారామాంజనేయ రథానికి నిప్పు పెట్టిన ఘటన చోటుచేసుకుంది. అయితే పోలీస్ యంత్రాంగం నిందితులను త్వరగానే సమగ్రంగా విచారణ చేపట్టి అందులో పట్టుబడిన వారిపై చర్య చేపట్టారు. అంతేకాకుండా రాయదుర్గం మండలం, చదం సమీపాన కొండపై వెలసిన పశుపతి నాద ఆలయం పై దుండగులు దుశ్చర్యకు పాల్పడిన ఘటనలో అనేకం ఉన్నాయి. అయితే ఈ క్రమంలోనే హిందూ దేవాలయాలపై దాడులు మరవకముందే మరో హిందూ దేవాలయాలపై పసిగట్టి శ్రీకృష్ణ, చోళుల సామ్రాజ్యం పరిపాలించిన సమయంలో హీరేహాళ్ మండలంలోని కుద్ధు రు పంచాయతీలో అత్యంత భక్తి ప్రపత్తులతో ఉన్న బసవేశ్వర, ఈశ్వర ఆలయంలో గురువారం అర్ధరాత్రి పుణ్యం రోజు దుండగులు దుశ్చర్యానికి పాల్పడ్డారు.. గతంలోనే ఎన్నికల సమయంలో కుద్ధురు పంచాయతీలో ఉన్నా పలువురు బాహటంగా అప్పట్లో ఆలయ గోపర కల స్తంభాన్ని అమ్మితే కోట్ల విలువచేస్తాయి మన ఊరి అభివృద్ధి బాగుపడుతుందని పలువురు ఆనాడు బాటంగా అన్నారు. ఈ నేపథ్యంలోనే లింగాయత్ సామాజిక వర్గానికి సంబంధించిన బసవేశ్వర ఆలయంలో పై అత్యంత కోట్ల విలువచేసే గోపురం కల స్తంభాన్ని దుండగులు దుశ్చర్యానికి పాల్పడ్డారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు మూడు కాదు ఇలా హిందూ దేవాలయాలే టార్గెట్ చేసుకుంటూ దుండగులు దుశ్చర్యానికి పాల్పడుతున్న అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారన్న తీరు అఘోర, అగమ్యాచారంగా మారింది అనడం అనడంలో సందేహం ఏం లేదు. ఇలా ఎన్ని హిందూ దేవాలయాలపై దాడులు చేస్తారో ఇంకా కొన్ని వేచి చూడాలంటున్నా గ్రామస్తులు.. ఇప్పటికైనా హిందూ దేవాలయాలను కాపాడాలంటూ కుద్ధురు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే హిందూ దేవాలయాల పై నిఘా నియంత్రణ అవసరం అంటున్నారు. గ్రామస్తుతో కలిసి గొడనలపల్లి గ్రామానికి చెందిన వైసీపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి కుద్ధురు గ్రామంలోనే బసవ ఈశ్వర ఆలయంలో దుండగులు దుచ్చర్యానికి పాల్పడిన ఘటనపై గ్రామస్తులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు..లి అనంతరం రాళ్ల తిమ్మారెడ్డి మాట్లాడుతూ లింగాయత్ సామాజిక వర్గం చెందిన ఈశ్వర పురాతన ఆలయాన్ని దుండగులు గోపురం పై ఉన్న కలశాన్ని అపహరించడంపై పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. ఎంతటి వారైనా ఆలయంలో చేసిన దుచ్చర్యానికి నిందితులను త్వరలోనే పట్టుకుని కఠినంగా శిక్షించి లింగాయత్ సంబంధించిన సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులును గ్రామస్తుల తరపున రాళ్ల తిమ్మారెడ్డి కోరారు.. ఈ ఘటనపై రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ ఆధ్వర్యంలో విచారణ చేస్తున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు..

## భక్తి శ్రద్ధలతో సామూహిక ఏడు శనివారాల వ్రతం

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీనివాసనగర్ లో వెలసిన శ్రీలక్ష్మీవెం కటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఏడు శనివారాల వ్రతాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా అర్చకులు రాజేశ్ స్వామివారిని వివిధ పూలు, పట్టువస్త్రాలతో, తులసి



ఆకులతో అలంకరించి ప్రత్యేకపూజలు చేపట్టారు. అనంతరం మహిళలు ఏడు శనివారాల వ్రతాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీఅధ్యక్షుడు చెన్నంశెట్టి జగదీస్వరప్రసాద్, ప్రధానకార్యదర్శి జింకారాజేంద్రప్రసాద్, సభ్యులు చెన్నంశెట్టి శ్రీనివాసులు, చెన్నం శెట్టి రమేశ్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాయి

**-డోర్ టు డోర్ కు విశేష మాజీ సర్పంచ్ బిల్లే ముత్యాలన్న**

**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చినందువల్లే ప్రజల్లో డోర్ టు డోర్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది అని మాజీ సర్పంచ్ ముత్యాలన్న పేర్కొన్నారు శనివారం. రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి యొక్క ఆదేశానుసారం ప్రభుత్వం ఎంతో



ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఎంపీపల్లి పంచాయతీ తిమ్మాపురం గ్రామం బూత్ నెంబర్ 214 లో డోర్ టు డోర్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు మరియు అభివృద్ధి గురించి వివరిస్తూ వారికి అందిన పథకాల గురించి మరియు ఇంకా రాని పథకాల గురించి తెలియజేయడం జరిగినదిఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు యస్ పరందామ ,బూత్ కన్వీనర్ ఎన్ వెంకటాచలపతి, కో కన్వీనర్ వడ్డే వెంకటేష్ ,యూనిట్ ఇంచార్జ్ రాధాకృష్ణ తదితర టిడిపి నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదు మంది పేకాట రాయుళ్లు అరెస్టు..

**గార్లదిన్నె మేజర్ న్యూస్,** గార్లదిన్నె మండల పరిధిలోని కామలాపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురును శనివారం ఎస్ఐ గౌస్ అరెస్ట్ చేశారు. వారి నుంచి పేకాట నుండి28,150, ఐదు మొబైల్ ఫోన్లో, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. మిగతా నలుగురు పరారీలో ఉన్నట్లు. అసంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ధ్యేయంతో ఎంతటి వారినైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలియజేశారు.



## ఘనంగా వెంగమనాయుని వర్ధంతి సిపిఐ



**కూడేరు మేజర్ న్యూస్:**-మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం ఎదురుగాశనివారం. సిపిఐ దాని అనుబంధ సంఘ నాయకులు. కామ్రేడ్ వెంగమ నాయుడు 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వెంగమ నాయని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి జే మల్లికార్జున మాట్లాడుతూ. వెంగమ నాయుడు సి పీఐ.జిల్లా కార్యద ర్శిగాపార్టీలోపనిచేశాడు అన్నారు. అహర్నిశలు పేదల కోసం పోరాడుతూ పేదలకు భూములు,ఇళ్లస్థలాలు, నివాస గృహాలు పేదల కోసం పోరాటం చేసి ప్రభుత్వాలతో మంజూరు చేయించడం జరిగిందని కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు. సి జిల్లా నాయకులు రాజు,కృష్ణ నాయక్,సిపిఐ మండల కార్యదర్శి బి నాగేంద్ర, సహాయ కార్యదర్శిమలరాయుడు,సీనియర్ నాయకులు రమణ, శ్రీరాములు,రమణప్ప. తాలూకా నాయకులురాలు నారాయణమ్మ,మండల నాయకులు ఖాసీం పీరా, వెంకటేష్,ఆటో యూనియన్ నాయకులుగోవిందు,కాంతు, ఎర్రిస్వామితదితరులు పాల్గొన్నారు..

## నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని అమీన్ నగర్, న్యూ అమీన్ నగర్ పరిధిలో అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వా లని డిమాండ్ చేస్తూ శనివారం సైదపురం పొలం సర్వే నెంబర్ 294 ప్రభుత్వ భూమి లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు జెండాలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 5 నెలల నుంచి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సచివాలయాల వద్ద, తాహసి ల్దార్ కార్యాలయం వద్ద, పుట్టపర్తి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ఆందోళన నిర్వహించామని తెలిపారు. సచివాలయాల్లో ఇంటి స్థలం కోసం దరఖా స్తులు అందజేసి నాలుగు నెలలు అవుతున్న ప్పటికీ రెవెన్యూ అధికారులు దరఖాస్తులను విచారణ కూడా చేయలేద న్నారు. రోజువారి కూలీ డబ్బులతో కుటుంబాలను పోషించుకోవడమే భారంగా ఉందన్నారు. ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న పేదలకు పాత,కొత్త అమీన్ నగర్ పరిధిలోని 294 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పట్టణంలో ఇల్లు లేని పేదలకు రెండు సెంట్ల స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఒక్కరికి కూడా ఇంటి స్థలం ఇవ్వలేదన్నారు. వారం రోజుల్లో పేద లిచ్చిన దరఖాస్తులను విచారణ చేసి ఇళ్ల స్థలాలు కేటాయించాలని లేనిపక్షంలో ఈ భూమిలో గుడిసెలు వేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.ఎల్. నరసింహులు, నాయకులు సాంబశివ, బాబ్జాన్, రాంమోహన్,నారాయణ, ముస్తక్,రఫీ, ఉదయ్, శంకర్ రెడ్డి మహిళలు గాయిత్రి, సాదియా, అంజినమ్మ, గంగాదేవి, రబియా, పాల్గొన్నారు.

## గౌడనహల్లి పంచాయతీలో జోరుగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తెదేపా నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో గౌడనహల్లి పంచాయతీ లోని జమ్మానిపల్లి,తురకవాండ్లపల్లి,వార్డు నెంబర్,171 లో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కస్టర్ కన్వీనర్ మురళి బాబు,యూనిట్ ఇంచార్జ్ నరసింహప్ప,ఆయకట్టు ప్రెసిడెంట్ కిష్టప్ప గ్రామ కమిటీ అధ్యక్షులు తిమ్మప్ప, మహబూబ్ బాషా కన్వీనర్ గంగాధర్ స్థానిక తెదేపా నాయకులు బుడ్డప్ప, జయరాం,మారుతి,రంగప్ప,యువ నాయకులు మహేష్ బాబు, రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న వేరుశనగ పంటల పరిశీలన

### – రైతు వ్యవసాయ కార్మిక సంఘం కెవిపిఎస్ నాయకులు

కూడేరు మేజర్ న్యూస్ : మండలంలోని కడదరకుంట పొలంలోని బోర్లు కింద వేసిన పంటలు బోర్లు ఎండిపోవడంతో వేరుశనగ పంటలు ఎండిపోయిన పంటలను పరిశీలిస్తూ ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీహెచ్ రాయుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉన్న బోర్లలో నీళ్లు బాగా ఉన్నాయని ముందస్తు వర్షాలు వస్తున్నాయని ఆశతో రైతులు ముందస్తుగా వేరుశనగ పంట సాగు చేసుకుంటే వర్షాలు రాక బోర్లలో నీళ్లు ఎండిపోయి వేసిన పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు పీఏబీఆర్ డ్యాం ద్వారా కూడేరు మండలంలోని ముద్దులాపురం ఇప్పేరు చెరువులకు నీళ్లు వచ్చినట్లయితే ఈ ప్రాంతంలోని బోర్లన్నీ నిండి పుష్కలంగా నీళ్లు వస్తాయని ఎంతో ఆశతో లక్షల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి వ్యవసాయ పంటలు సాగు చేశారన్నారు అయితే వర్షాలు రాకపోవడంతో కాలువకు నీళ్లు రాకపోవడంతో బోర్లన్ని ఎండిపోయినాయని ఎద్దు పుల్ల నారాయణ ఓబులేసు లక్ష్మీనారాయణ వేసిన పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే పీఏబీఆర్ డ్యాం ద్వారా ముద్దలాపురం ఇప్పేరు అరవకురు చెరువులకు నీళ్లు వదిలి నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరప్ప వెంకటేశులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కరీం సాబు మేకల పెద్దన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## పదవులు ముఖ్యంకాదు..పార్టీ పటిష్టత లక్ష్యం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పదవులు ఇచ్చిన ఇవ్వకున్న పార్టీని అంటిపెట్టుకొని ఉంటామని ఏ పదవులు ఆశించకుండా 40 సంవత్సరాలు పాటు పార్టీ కోసం పనిచేసిన తగిన గుర్తింపు లభించలేదని తెలుగుదేశం నాయకుడు ఆవుల సుబ్బరాయుడు తెలిపారు. పుట్టపర్తి మండల పరిధిలోని కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన ఆవుల సుబ్బరాయుడు, పార్టీ పుట్టిన నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం అభ్యర్థుల గెలుపు కోసం ఎంతో కృషి చేశామని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాల పేరు చెప్పి తనను పార్టీ నుండి బహిష్కరించినట్లు పత్రికా ప్రకటనలు విడుదల చేశారని, గత వైసిపి ప్రభుత్వం లో మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసేవాడే కరువైన సమయంలో పార్టీకి అండగా నిలబడి 19 వార్డుకు పోటీ చేసి దాదాపు 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి 180 ఓట్లతో ఓటమి చవిచూశానని తెలిపారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో తన వెంట తెలుగుదేశం ప్రచారానికి రావడానికి కూడా భయపడిన వారంతా నేడు తెలుగుదేశం పార్టీలో నాయకులుగా చలామణి అవుతున్నారని, ప్రస్తుతం తను ప్రశాంతి గ్రామం ఇన్చార్జిగా పనిచేస్తూ ఉండగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని, వ్యక్తిగత దూషణలు చేశానని తనపై ఆరోపణలు చేసి, కేసులు కూడా నమోదు చేశారని, పార్టీ వ్యతిరేక



కార్యక్రమాలు తను చేయకున్న తనపై జిల్లా తెలుగుదేశం నాయకుల దృష్టికి తీసుకువెళ్లి పార్టీ నుండి తొలగించినట్లు ప్రకటనలు చేశారు. అధిష్టానం నుండి తనను తొలగించినట్లు ఎలాంటి ఉత్తర్వులు అందలేదని, పార్టీ నుండి సస్పెండ్ చేశామని మండల నాయకులు తప్ప, రాష్ట్ర కార్యాలయం నుండి ఎలాంటి ఉత్తర్వులు అందలేదని తెలిపారు. ఇటీవల కొత్తచెరువుకు ముఖ్యమంత్రి వచ్చిన నేపథ్యంలో పుట్టపర్తి విమానాశ్రయంలో ముఖ్యమంత్రిని కలవడానికి, ప్రయత్నిం చిన, కొంతమంది అడ్డుకోవడంతో నాకు అనుమతులు లభించలేదని, అందుచేత ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన ఒక వ్యక్తి ద్వారా విజయవాడకు వెళ్లనున్నట్లు తెలిపారు. జరిగిన విషయాలను తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తానని , పార్టీకి గతం నుండి పనిచేసిన వారికి పదవులు ఇస్తున్నామని చెబుతున్న నాయకులు పదవులు అనుభవించిన వారికే మళ్ళీ పదవులు కట్టబెడుతున్నారే తప్ప, మండలంలో బీసీలకు, బలిజలకు ప్రాధాన్యత కల్పించలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సిపిఐ 2వ జిల్లా మహా సభను జయప్రదం చేయండి

ఓబులదేవర చెరువు, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా సిపిఐ జిల్లా 2వ మహాసభ ను జయప్రదం చేయాలని కోరుతూ ఓబుల దేవర చెరువు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యం. చలపతి నాయుడు, మహిళా సంఘం నాయకురాలు రత్నాబాయి మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో జులై 31 ఆగస్టు 1 న జరిగే జిల్లా మహాసభలకు మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు కార్మిక, కర్షక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్మవరం పట్టణాన్ని ఎరుపుమయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ




కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు సుధాకర్, రవికుమార్ నాయకులు రామ చంద్ర, వెంకటేష్, దేవేంద్ర, రేణుక, తిరుపాలు, అనసూయమ్మ, వీరప్పన్, ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరి ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులుగా సంజీవ్ గౌడ్



మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో ఉన్న సింహగిరి ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం సభ్యులు రెండవసారి ఏకగ్రీవంగా సంజీవ్ గౌడ్ ను అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా రవి, నరసింహమూర్తి, సెక్రటరీగా సైపుల్లను అదేవిధంగా కోశాధికారులుగా సోమశేఖర్. భాస్కర్ లను . జాయింట్ సెక్రెటరీగా. అనిల్ కుమార్, యూనియన్ సభ్యులుగా దాదు, నంద,సీనా,. నరసింహ, లక్ష్మీనారాయణ. సురేష్. చెన్నకేశవులు, జమాల్, ఉపేంద్ర,ఓనర్లు తిప్పేస్వామి, ఈరప్ప ఎన్నికైనారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ, యూనియన్ లోని సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి ఉంటూ సహాయ సహకారాలు అందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యూనియన్ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 16న భూమి పూజకు ఎమ్మెల్యే, ఎంపీ, మాజీ ఎమ్మెల్సీలు రాక

అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనం నందు శనివారం దళిత ముఖ్యనాయకులు సమావేశమైనారు. ఈ సందర్భంగా దళిత నాయకులు జయకుమార్, నారాయణ, పి ఆర్ నరసింహమూర్తి, కెన్నప్ప, జె కె యన్ మూర్తి, ఆటో తిప్పయ్య, చెన్నప్ప, దేవరాజు, సెకునప్ప, మెంబర్ సిద్దేశ్ నాగరాజు, నవీన్ కుమార్, హనుమంతరాయ, మూర్తి, కెంకెర సిద్ధేశ్వర తదితరులు ప్రత్యేకంగా ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ అంబేద్కర్ స్మృతి వనంనకు ప్రహరీ గోడ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, దళిత సోదరులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 14న జిల్లా కలెక్టరేట్ ఎదుట ఏఐవైఎఫ్ నిరసనను జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల హామీ మేరకు యువతకు నిరుద్యోగ భృతి, అమలు చేయాలని ఈనెల 14న జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో యువతకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, నిరుద్యోగులకు నెలకు రూ. 3,000 భృతిని అమలు చేయాలని, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ ఏఐవైఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట నిరసనలను చేపడుతున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లా నలుమూలల నుంచి నిరుద్యోగులు ,యువజనులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కావాలి కొట్రేష్, జిల్లా ఉపాధ్యక్షులు ధనుంజయ, దేవేంద్ర నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, ఆనంద్ పాల్గొన్నారు.

## రాంచరణ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం మరవకొమ్మ క్రాసులో శ్రీ ఋష్యశృంగ మహాముని,శ్రీ రంగరాయల విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేయు స్థలంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కార్యనిర్వహకులు రాంచరణ్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా రాంచరణ్ యాదవ్ మాట్లాడుతూ శింగనమల సిక్స్ వే రహదారి ప్రక్కన ఋష్యశృంగ మహాముని,చెరువును నిర్మించిన శ్రీ రంగరాయల విగ్రహంలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. వారిపేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహించగా జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంచరణ్ ,పెద్ద వెంకటప్ప,రమణయ్య, ప్రసాద్, ఆది నారాయణ , గంగరాజు, ఎర్రప్ప, మల్లికార్జున, ప్రకాష్ యాదవ్, నరసింహ, మధు, లక్షుమయ్య, గంగన్న, రాముడు,నారాయణస్వామి, అనీల్ ,నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.





## నేటితరం కమ్యూనిస్టులకు వెంగమనాయుడు ఆదర్శం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి సి .జాఫర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నేటితరం కమ్యూనిస్టులకు కామ్రేడ్ వెంగమ నాయుడు పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ వెంగమ నాయుడు 28వ వర్ధంతిని నిర్వహించారు. తొలుత వెంగమ నాయుడు చిత్రపటానికి జిల్లా కార్యదర్శి సి జాఫర్, సహాయ కార్యదర్శి పి నారాయణస్వామి, సి. మల్లికార్జున, పి అజయ్ లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాఫర్ మాట్లాడుతూ వెంగమ నాయుడు కమ్యూనిస్టు పార్టీలో తాలూకా, జిల్లా పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం సేవలందించారని కొనియాడారు. భూస్వామ్య, పెత్తందారులకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసి తన జీవితాన్ని కూడా త్యాగం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ, బి. కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ పద్మావతి, సి లింగమయ్య, బి. రమణ, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సంతోష్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళాయిస్వామి తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతి గృహాల విద్యార్థినిలకు వైద్య పరీక్షలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని బిల్డప్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న జిల్లా సాంఘిక సంక్షేమ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ బాలికలు, బిసి బాలికల వసతి గృహాల ఆవరణంలో వైద్యాధికారిని డా. ప్రియాంక ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వైద్య పరీక్షలు శనివారం నిర్వహించారు. దాదాపు 30 మంది విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరము, దగ్గు, జలుబు, ఒళ్ళు నొప్పులతో బాధపడుతుండడంతో మాత్రలను పంపిణీ చేశారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎవరైనా విద్యార్థినీలు ఎక్కువ రోజులు అనారోగ్యంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని వార్డెన్లకు వైద్యాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు వసంత, అనిత, మాధవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మస్తాన్ వలి ఉరుసు పీరు మహోత్సవం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పీర్ల చావిడి నందు శనివారం మస్తాన్ వలి ఉరుసు పీరు గంధం మహోత్సవం ఘనంగా నిర్వహిం చారు. గత కొన్ని ఏళ్లుగా దివంగత మస్తాన్ వలి ఆనవా యితీగా ఈ కార్యక్ర^మం నిర్వహించేవాడు. తన మరణాం తరం జ్ఞాపకార్థముగా కుమారుడు బద్రుద్దీన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. పురవీధులలో యువకులు పలు విన్యాస వేషధారణలతో ఊరేగిస్తుండగా భక్తాదులు పూల మాల, చక్కెర చదివింపులు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొన్నారు.

## అవసరాలకు డబ్బు ఇవ్వలేదని ఇంటి నుంచి వెల్లిపోయిన భార్య పోలీసులు, మిస్సింగ్ కేసు నమోదు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని మదర్ తెరిసా కాలనీలో దుంగవత్ దేవి (32)భర్త నారాయణ నాయక్,డబ్బులు ఇవ్వలేదని ఇంటి నుంచి అలిగి వెళ్లిపోయింది. అడిగినందుకు డబ్బులు ఇవ్వలేదని అలిగి వెళ్లిపోయిందని ఆవేదని చెందిన భర్త నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు నాలుగో పట్టణ పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేశారు.నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

# పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు

**పరిగి మేజర్ న్యూస్:** వికసిత భారతదేశపు అమృతకాలం సేవ సూపరిపాలన అభివృద్ధి పనులను గ్రామాలలో పరిగి వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో శనివారం విట్టపల్లి పైడేటి, శిగుపల్లి, గణపతిపల్లి గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11సంవత్సరాలు పరిపాలనలో చేసిన అభివృద్ధి పనులు, పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం పరిగి మండలం బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ దివ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అన్నదానం కార్యక్రమం చేపడుతున్నారు, మరెన్నో సేవా కార్యక్రమాల్లో కూడా చేపడుతూ అతి తక్కువ కాలంలోనే బిజెపిలోకి పరిగి వేణుగోపాలరావు రాకతో జిల్లాలో 8000మందికి తన టీం ద్వారా పాల్గొని సభ్యత్వాలు నమోదు



చేపించారు ఇలాంటి వ్యక్తి భారతీయ జనతా పార్టీలోకి రావడం మాకు ఎంతో ఆనందంగా ఉందంటూ తెలిపారు . ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నాగరాజు జయ రామప్ప రామీజా, ప్రసాద్, అంజన రెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# తెదేపాలో చేరిన 15 కుటుంబాలు..

### - పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

రొళ్ల మేజర్ న్యూస్ : మండలంలోని వైసీపీకి చెందిన 15 కుటుంబాల నాయకులు వైసీపీ పార్టీని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో తెదేపాలు చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పసుపు కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ... .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ఐదేళ్లలో గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా అభివృద్ధికి దూరమైన గ్రామాలను తిరిగి అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సహిస్తోందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఈ పవిత్ర యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. తెలుగుదేశంపార్టీ



బలోపేతానికి కృషి చేయాలని నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రొళ్ల మండలం కన్వీనర్, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, రొళ్ల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి గుడికి విరాళం



హిందూపురం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా లేపాక్షి మండలం కంచిసముద్రం గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి వైఎస్ఆర్సీపీ నాయకులు, మండల వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి రూ.5016 తన వంతు విరాళ%శీ% గా అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు గురు స్వామి నాగరాజు, శివ దత్తు రెడ్డి కి అందజేశారు. ఇదే కాకుండా ఆలయ నిర్మాణానికి మరింత సహాయ సహకారాలు అందిస్తామని అంజన రెడ్డి తెలియజేశారు . ఆలయ కమిటీ సభ్యులు అంజన రెడ్డి కి ,వారికి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు, అనుగ్రహం ఎల్లవేళల వుండాలని ప్రార్థిస్తున్నామని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 15న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై ఈనెల 15న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజేష్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజేష్ గౌడ్ మాట్లాడుతూ ఒక నెల రోజుల నుండి మున్సిపల్ కార్మికులు వారి న్యాయమైన సమస్యలపై పోరాటం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోంది తప్పా పరిష్కారానికి ముందుకు రావడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం రూ. 26 వేలు వేతనం ఇవ్వాలని చెబుతున్నా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం పాటించడం లేదన్నారు.ఇంజనీరింగ్ కార్మికులు చేసే పనికి తగిన వేతనం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు కూడా మున్సిపల్ పారిశుధ్య,ఇంజనీరింగ్ కార్మికులకు ఇవ్వకపోవడం భాదాకరం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,జిల్లా కోశాధికారి వేణుగోపాల్,ఉపాధ్యక్షులు నాగరాజు,సమితి సభ్యులు నాయుడు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం మడకశిర మండలం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు..మండల కన్వీనర్ కల్లుమరి నాగరాజు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 9030 కుటుంబాలను సందర్శించిన తెదేపా నాయకులు.కార్యకర్తలు ఈ సందర్భంగా.. మండల కన్వీనర్ కల్లుమరి నాగరాజు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కస్టర్,కో కస్టర్,యూనిట్,కో యూనిట్ బూత్ కన్వీనర్,,కో బూత్ కన్వీనర్, గ్రామపంచాయతీ తెదేపా అధ్యక్షులకు సీనియర్ నాయకులకు గ్రామపంచాయతీ పరిధిలోని తెదేపా కుటుంబ సభ్య లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.

## దాడి చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని టీ. సదుం గ్రామంలో జరుగుతున్న చిన పీర్ల పండుగ లో శుక్రవారం తోపులాట జరగగా.. సున్నంపల్లివారి పల్లి కి చెందిన జనసేన పార్టీ కార్యకర్త భాస్కర పై దాడి చేసిన ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని శనివారం జనసేన పార్టీ మండల కన్వీనర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గాయపడ్డ భాస్కర్ మదనపల్లి ఆస్పత్రి, మెరుగైన వైద్యం కోసం బెంగళూరు కు తరలించిన వారు తెలిపారు. ఇలాంటి దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదం తప్పించిన సీఐ

కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలో మధ్యాహ్నం సుమారు 01.30 సమయంలో సీఐ జి మారుతి శంకర్ పుట్టపర్తి ఎమ్మెల్యే కేశాపురం పర్యటన బందోబస్తును ముగించుకుని తిరిగి కొత్తచెరువుకు వస్తుండగా ధర్మవరం రోడ్డులో ఎమ్మార్వో ఆఫీస్ కి సమీపంలో అనంతపురం నగరానికి చెందిన అశోక్ యొక్క ప్రణయ్ పవర్ సిస్టం కి చెందిన ఒక పెద్ద జనరేటర్ దాని డ్రైవర్ సిద్ధార్థ్ వెనకాల డోర్ కి వెల్డింగ్ తో రిపేరి చేయిస్తుండగా అకస్మాత్తుగా మంటలు అంటుకొని ప్రమాదం ఏర్పడినాది చుట్టుపక్కల జనాలు ఆ వెహికల్ డ్రైవర్ తో సహా అందరూ పారిపోగా సిఐ ప్రమాదం అని తెలిసినా భయపడకుండా తను తన సిబ్బంది సహాయంతో వెంటనే మంటలు రేగుతున్న జనరేటర్ మరొక వెహికల్ కి తాడు సహాయముతో కట్టి వెంటనే దగ్గరలో ఉన్న వాటర్ సర్వీస్ స్టేషన్ వద్దకు వెళ్లి దానిని పై నీళ్లు చల్లి ఆర్పి పెద్ద ప్రమాదం నుండి ప్రజలకు ఇటువంటి ముప్పు వాటిల్లకుండా తప్పించడమైనది

## ఆత్మహత్యలు లేని చేనేత వ్యవస్థను చూడాలన్నది మా లక్ష్యం

### - చేనేతలకు అన్ని విధాల అండదండల అందిస్తాం

### - స్వయంగా మగ్గం వేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం మేజర్ న్యూస్: ఆత్మహత్యలు లేని చేనేత వ్యవస్థను చూడాలన్నదే మా ఏకైక లక్ష్యం అని అందుకోసం చేనేతలకు అన్ని విధాల అండదండలు అందిస్తామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పాదయాత్రలో భాగంగా శనివారం 20వ వార్డును సందర్శించారు. పాదయాత్ర సమయంలో అక్కడి స్థానికులతో కలిసిమెలిసి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకుంటూ, వారికి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మవరం చేనేత సాంప్రదాయానికి తగిన గౌరవం తెలియజేస్తూ ఒక చేనేత మగ్గం వద్ద కూర్చొని స్వయంగా మగ్గం నేసారు. సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ధర్మవరం అంటేనే చేనేత పరిశ్రమకు పెట్టింది పేరని అటువంటి ధర్మవరం చేనేత వ్యవస్థను బతికించడం కోసం కార్మికుల ఆత్మహత్యలు వైపు వెళ్లకుండా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ధర్మవరం చేనేతను తిరిగి ప్రోత్సహించేందుకు మేము కట్టుబడి ఉన్నాం, అని మంత్రి భరోసా ఇచ్చారు.

## రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుంది

### - ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి అడుగడుగున జననిరాజనం

కొత్తచెరువు మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఇందులో భాగంగానే అతి త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడతగా పిఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఐదువేల రూపాయలు రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు శుభవార్త తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం కేసాపురం పంచాయతీలో నిర్వహించిన ఇంటింటికి తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం గ్రామంలో గత 20 రోజులుగా త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అధికారులను వెంకటాపురానికి రప్పించి పది నిమిషాల్లోనే నేటి సమస్యను తీర్చడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమం కొనసాగుతోందని తెలియజేశారు. రాష్ట్రాన్ని దశ దిశ మార్చే అమరావతి రాజధాని పోలవరం నిర్మాణ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇవి పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయి దేశానికే ఒక రోల్ మోడల్ గా ఏపీ తయారవుతుందన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో అతి ప్రధానమైన 193 చెరువులకు మరియు రెండు రిజర్వాయర్లకు హంద్రీనీవా సుదల స్రవంతి ద్వారా కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన కర్తవ్యం అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మా జెండా అజెండా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమన్నారు. అనంతరం



మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రానికి ఎనలేని నష్టం జరిగిందని దాన్ని పూడ్చుకుంటూ అభివృద్ధి దిశగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నాడని కొనియాడారు. ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులు వితంతువులు పెన్షన్ సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని అంతే కాకుండా మరి కొంతమంది ఇంటి సమస్యలను కూడా తీసుకొచ్చారని వీటన్నిటిని త్వరలోనే పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం ఇంటింటికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పర్యటించి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను కరపత్రం ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు ఒలిపి శ్రీనివాసులు, రామకృష్ణ, సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి సాలగ్ గారి శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా కార్యదర్శి సాంకోట ఆదినారాయణ, తెలుగు తెలుగు మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మండల యూత్ ప్రెసిడెంట్ హర్షవర్ధన్ చౌదరి, కో క్లస్టర్ ఇంచార్జ్ సాయి కుమార్, ఎస్సీ సెల్ నాయకులు కేసాపురం శంకర, బీసీ సెల్ నాయకులు శివ, యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్ లు బూత్ కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దమ్ము, ధైర్యం ఉంటే ప్రజల్లోకి వెళ్లండి

### - వైకాపా నాయకులకు ప్రభుత్వ విప్ కాలవ సవాల్

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఐదేళ్ల అరాచక పాలనతో వేలాది కుటుంబాలను వీధుల పాలు చేసి, వేల కోట్లు అక్రమ సొమ్మును దోచుకున్న వైకాపా నాయకులకు దమ్ము, ధైర్యముంటే ప్రజల్లోకి వెళ్లాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సవాల్ విసిరారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పట్టణంలోని 5వ వార్డులో తమ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి , అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఆగిపోయిన అభివృద్ధిని పట్టాలెక్కించి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి పాలనను అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా రెట్టింపు ఆనందం పొందుతూ, ఎక్కడికెళ్లినా అపూర్వంగా స్వాగతం పలుకుతున్నారని గుర్తు చేశారు. అయితే వైకాపా నాయకులు మాత్రం ప్రభుత్వానికి చెడ్డపేరు అంటగట్టడానికి చంద్రబాబు మేనిఫెస్టో పై ప్రజల్లోకి వెళతామని సమావేశాల్లో ఊదరగొట్టడం సిగ్గుచేటన్నారు. అది వారి దగాకోరుతనానికి దర్పం పడుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు మరియు ప్రజల పట్ల ఏ మాత్రం బాధ్యత లేకుండా అత్యంత అమానుషంగా నియంతలా పాలన చేసిన చరిత్ర మీ వైఎస్ జగన్ రెడ్డిదని మండిపడ్డారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పడకేశాయన్నారు. రాష్ట్ర ఖజానా మాత్రం వారి దోపిడీతో దివాలా తీసిందని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో



రాయదుర్గం నియోజకవర్గ భవిష్యత్తును కూడా కాలరాసిన చరిత్ర హీనులు వైకాపా నాయకులని విమర్శించారు. గ్రామాల్లోకి వెళితే వైకాపా పాలనలో బలిపశువులైన ప్రజలే వారి చొక్కాలు పట్టుకుని నిలదీస్తారన్నారు. దుష్టనాయకుడి పాలనలో జరిగిన అన్యాయాలు, అక్రమాల చిట్టా గురించి తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, కడ్డిపుడి మహబూబ్ బాష, గాజుల వెంకటేశులు, టంకశాల హనుమంతు, బండి చిన్న ( క్రిష్ణమూర్తి), ఇనాయత్, బూదూరు తిప్పేస్వామి, దబ్బుడి శివ, హేమంత్, టీచర్ శ్రీనివాసులు, ప్రశాంతి, దబ్బుడి మంజు, కపిల్, పూజారి గోవిందరాజులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.